సంపుటం 11 సంచిక 276

స్థాపితము 1925 రజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైదరాబాద్ 4-9-1958 గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

100907

గోదావరి వరదల పరిస్థితి

హైదరాబాద్, సెప్టెంబర్ 3: గోదావరి వరదల ఆందోళన స్థితి నేడుకూడా తగ్గలేదు. ధవళేశ్వరం ఆనకట్టవద్ద నేటి సాయంత్రం 4 గంటల వరకు నీటి మట్టం 17.9 అడుగులు ఉన్నది. ప్రమాద స్థాయికి ఇది మూడు అంగుళాలు మాత్రమే తక్కువ.

ఆశాజనకమైన విషయమేమనగా నీటి మట్టం పెరగక నిలకడను చూపుతున్నది. బహుశః పరిస్థితి ఇదే విధంగా ఉన్న రేపు ఉదయం వరకు వరదనీరు తగ్గుతూ పోగలదు.

మహిళలకు ఉద్యోగ కల్పన

హైదరాబాద్, సెప్టెంబర్ 3: హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో నివసించు వితంతువులకు ఉపాధిని కల్పించే నిమిత్తం పని కేంద్రాల స్థాపనకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత సాంఘిక సేవా సంఘ రాష్ట్రశాఖకు రు. ఒక లక్ష మంజూరు చేసినది.

ఈ శాఖ బంట నగరాలలో వివిధ వార్డులందు కుట్టుపని, బట్టల అద్దకం, అల్లిక మున్నగు పనులలో 350 మంది స్త్రీలకు ఉద్యోగ కల్పనకై కేంద్రాల ఏర్పరచగలదు.

మరింత నిర్దిష్టంగా ఇండో పాకిస్థాన్ సరిహద్దుల ఏర్పాటు

సరిహద్దు సంఘటనల నివారణకై అవసరమని భావన

కరాచిలో కార్యదర్శుల స్థాయిలో సంప్రదింపుల ముగింపు

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 3

ఇండియా పాకిస్తాన్ సరిహద్దులందు శాంతియుత పరిస్థితుల స్థాపనకు నిర్దిష్టంగా అంతర్జాతీయ సరిహద్దు నొకటి ఏర్పరచడం అతిముఖ్యమని కరాచిలో కార్యదర్శుల స్థాయిలో జరిగిన ఇండోపాకిస్తాన్ సరిహద్దు సమస్యల సంప్రదింపులందు అభిప్రాయానికి రావడమైనది.

సరిహద్దు వివాదాల త్వరిత గతిన పరిష్కరించు కొనడానికి ఉభయదేశాల సరిహద్దుల స్పష్టం చేసుకొనడానికి మూడు సూత్రాలు ఈ సంప్రదింపుల్లో అంగీకరింపబడినాయి.

నేటితో కరాచిలో కార్యదర్శుల స్థాయిన ముగిసిన ఈ సంప్రదింపులు ఆశాభావంతోనే ముగిశాయిగాని నిరాశా జనకంగా లేవని స్పష్టీకరించడమవుతున్నది. ఈ ఇండో పాకిస్తాన్ సమావేశంలో ఇటీవలి సరిహద్దు సంఘటనల సందర్భంగా ఉభయ పక్షాలు ఖైదీలుగా పట్టుకొనిన వారిని విడుదల చేయాలని ఇందుకు ఒక నిర్దిష్టమైన విధానం సూచింపబడినది.

ఈ చర్చలో ప్రస్తుతంగల సరిహద్దు వివాదాంశాల పరిష్కారానికి పెక్కు ప్రతిపాదనలు పరిశీలింపబడినవి. ఇందు కొంత ప్రగతి కాన్పించినది గూడా. వీని దృష్ట్యానే ఉభయదేశాల ప్రధానుల సమావేశానికై తమతమ ప్రభుత్వాలకు ఈ సమావేశంలో పాల్గొన్న ఆయాదేశాల ప్రతినిధి వర్గాలు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనల చేయగలవు. ఆ ప్రతిపాదనలనే భారత పాకిస్తాన్ ప్రధానులు చర్చిస్తారు.

ఈ మధ్య జరిగిన సరిహద్దు సంఘటనలవల్ల సరిహద్దుప్రాంతంలో సాంఘిక ఆర్థిక జీవనం అస్తవ్యస్తమై ఆ ప్రాంతీయులకు అస్తి ప్రాణనష్టాలు కలిగినందుకు ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు తమ విచారాన్ని వెలిబుచ్చాయి. సరిహద్దులందు శాంతిని పరిపోషింప తమ ప్రభుత్వాలు కృత నిశ్చయంతో ఉన్నాయని స్పష్టీకరించాయి.

తక్కువ ఆదాయంవచ్చే వారికి గృహవసతి

తెలంగాణకు కేటాయించిన దానిలో చాలాతక్కువ ఖర్చు

హైదరాబాద్, సెప్టెంబరు 3

కేంద్ర సహాయంతో అమలుజరుగుతున్న తక్కువ ఆదాయంవచ్చేవారి గృహవసతి పథకంలో వార్షికఆదాయం రు. 6000 కు మించనివారికి రు. 8,000కు మించకుండా 80 శాతం వరకూ కేంద్రం ఋణమిస్తుంది. మిగిలిన 20 శాతాన్ని అయింటిని నిర్మించేవారు (రాష్ట్రప్రభుత్వంలేక సహకార గృహ నిర్మాణ సంఘం లేక స్థానిక సంస్థ) భరించాలి.

తెలంగాణలో ప్రభుత్వ రంగంలో కేటాయించబడిన రు. 17 లక్షలలో రు. 82 వేలు ఖర్చయింది. మల్లేపల్లి యిండ్ల నిర్మాణానికి చెందర్లు లేకపోవడంవలన జులైలోపనిజరగలేదు.

మునిసిపల్ రంగంలో రు. 1.80 లక్షలు కేటాయించబడినవి.

సహకార రంగానికి 1958-59బడ్జెటులో రు. 18 లక్షలు కేటాయించబడినవి.

'నిజాం కళాశాల తెలుగు సారస్వత సమితి'

హైదరాబాద్, సెప్టెం 3

నేడు జరిగిన నిజాం కళాశాల తెలుగు సారస్వత సమితి కార్యనిర్వాహకవర్గాన్ని కలలో ఈక్రిందివేర్కొనబడినవారుఎన్నికైనారు: అధ్యక్షుడు: శ్రీయుతులు ఎన్. వెంకటాచారి (బి.ఏ) సీనియర్. ఉపాధ్యక్షుడు: యం. సుధాకర్ రావు బి. ఎస్సి. సీనియర్, కార్యదర్శి: కె. విక్రం గార్లు బి.ఏ. (ద్వితీయ)

వరంగల్లులో పంపు గొట్టాలనుండి జలగలు!

వరంగల్, సెప్టెం 3

వరంగల్లులో పంపు గొట్టాల నుండి జలగలు వస్తున్నాయి.

ఈ విషయంలో పురపాలక సంఘం అధికార్లను తెలుసుకుందామని ప్రయత్నిస్తే హెల్త్ ఆఫీసర్ కాని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గానీ లేక అధ్యక్షులు గాని టెలిఫోను చేసినా, వెళ్ళినా లేరని తెల్పబడింది.

(స్వ-వి)

అఖిలభారతస్థాయిలో వంటకాలపోటీ

అహ్మదాబాద్, సెప్టెం 3

అఖిల భారత స్థాయిలో పోస్టల్ వంటకాల పోటీ త్వరలో ఢిల్లీలో ఏర్పాటు చేయబడుతుందని దీనిలో మగవారు, ఆడవారు పోటీ చేయవచ్చునని అలాగే వ్యక్తులుగా గాని లేదా హోటళ్ళకుసంబంధించినవారుగా గాని యీ పోటీలో పాల్గొనే అవకాశం ఉందనీ యీ పోటీ నిర్వాహకుడు శ్రీ రామారావు ఒక ప్రకటనచేశారు.

ఈ పోటీలో గెలిచిన మగవారికి "రసన రాజు" అని ఆడవారికి "రసన రాణి" అని బిరుదులిస్తారు-

'ఆంధ్ర-తెలంగాణలకు సేతువువంటి వారు'

విజయవాడ సన్మానసభలో శాసనమండలి అధ్యక్షులు శ్రీమాడపాటికి ప్రశంసలు

విజయవాడ, సెప్టెంబరు 3

రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు "ఆంధ్రపితామహ", "పద్మభూషణ" శ్రీ మాడపాటి హనుమంతరావుకు విజయవాడ రామమోహన గ్రంథాలయంలో పట్టణ, జిల్లా కాంగ్రెస్ యాజమాన్యమున ఆగస్టు 28 న సన్మానము జరిగినది. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య స్వాగత వచనములు చెప్పి-శ్రీ హనుమంతరావు ఆంధ్ర-తెలంగాణాలకు సేతువువంటి వారనీ-వారిని మనం సన్మానించుకోవటం మనకే గౌరవ ప్రదమనీ అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సభకు అధ్యక్షతవహించారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ అనేక విధాల తెలంగాణా వెనుకబడియున్నదనీ, శ్రీ హనుమంతరావుగారి వంటి పెద్దల సహకారంతో తెలంగాణాఅభివృద్ధికి కృషిచేయటం మనబాధ్యతఅనీ శాసనమండలికి శ్రీ హనుమంతరావుగారు అధ్యక్షులుకావటం, అసెంబ్లీకి వారికంటెపెద్దలు శ్రీ కాళేశ్వరరావుగారు స్పీకరుకావటం మన అదృష్టమనీ, పెద్దలైన వీరిద్దరి ఆధ్వర్యాన ఉభయ సభలు దిగ్విజయంగా నడవడమేకాక అనుభవజ్ఞులైన వీరిద్దరి సలహాసహకారములతో ఆంధ్ర ప్రదేశాభివృద్ధి పథకములను జయప్రదముగా నిర్వహించగలనని ఆశిస్తున్నానని అన్నారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘపక్షమున శ్రీటి వి. కృష్ణయ్య, పట్టణ కాంగ్రెసు పక్షమున శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు, కృష్ణాజిల్లామహిళాసంఘం విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు సంఘం, విజయవాడలోని నాలుగు డివిజనుల యువజన కాంగ్రెసు సంఘములు, నేతాజీ యువజన కాంగ్రెసు,ఆంధ్రప్రదేశ దేశీయ వైద్య సంఘం, ఆంధ్రప్రదేశ అగ్నికుల క్షత్రియ సంఘముల పక్షమున శ్రీహనుమంతరావుగారికి సన్మానపత్రములు సమర్పించారు. తర్వాత 80 సంస్థల పక్షమున శ్రీహనుమంతరావుకు పుష్పమాలలు వేయబడినవి.

శ్రీ మాడపాటి అభిభాషణ

తమకు జరిగిన ఘనసన్మానమునకు కృతజ్ఞత వెలిబుచ్చుచూ శ్రీహనుమంతరావు ఇలా అన్నారు:

"నాకీ సన్మానముచేసినవారికి కృతజ్ఞుడను. నేను ప్రభుత్వోద్యోగమును వదలుకొని ఉడతా భక్తిగా సేవ చేశాను. నిజాంపాలనలో ఆంధ్రప్రాంతంలోవలె రాజకీయములు నడుపుటకు వీలులేని కారణంగా అక్కడి పరిస్థితుల కనుగుణంగా ఉద్యమములు సాగించవలసివచ్చినది. మేము సాగించిన ఉద్యమములన్నీ, ఆంధ్రప్రాంతములో జరుగుతున్న ఉద్యమములను గమనిస్తూ ఆపోకడలలోనే నడిపినాము. అనేకఘట్టములను ఎదుర్కొనవలసివచ్చినది. శ్రీకాళేశ్వర రావుగారు నాకంటె పెద్దలు. రాజకీయంగా నాకువారుగురువులు. మొదట1905లో జరిగిన కృష్ణాజిల్లా సభకు నందిగామ తాలూకా ప్రతినిధిగా నేను హాజరైనాను. అప్పటినుంచీ కాళేశ్వరరావుగారితో సన్నిహిత పరిచయం ఉన్నది. ఆంధ్రోద్యమ, గ్రంథాల యోద్యమములలో శ్రీఅయ్యంకి వెంకట రమణయ్య శ్రీమల్లెల శ్రీరామమూర్తిగార్లు నేనూ చిరకాలంగా పనిచేస్తున్నాము నేనూ "తెలంగాణా వేరు, ఆంధ్రవేరు" అను దృష్టితో ఎప్పుడూ పనిచేయలేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినందులకు సంతోషము. శ్రీ సంజీవరెడ్డి గారితో ఇటీవలనే నాకు పరిచయమేర్పడినది. ఆయన ఉత్సాహవంతుడు; కార్యదీక్ష కలవారు. అనేక సార్లు వివిధ విషయాలమీద నాతో సంప్రదింపులు జరుపుచూ పనులు సాగిస్తున్నారు.

ఇంత పెద్దవయస్సులో కొన్నిసలు అధ్యక్ష పదవిని నాకు శ్రీ సంజీవరెడ్డి గారు లభింపచేసినారు. నేను పెద్ద త్యాగములు చేయలేదు. నాసేవకు మించిన సన్మానము, గౌరవముచేసినందులకు కృతజ్ఞుడను."

[పాలుగవపేజి చూడుడు[

ఆంధ్ర ప్రదేశ్‌కు పారిశ్రామిక బ్యాంకు

స్థాపనకై ప్రభుత్వ యోచన

హైదరాబాద్, ఆగస్టు 3

రాష్ట్రంలో చిన్న తరహా మరియుకుటీరపరిశ్రమలకు ప్రత్యేకంగా ఆర్థికసహాయంచేయుటకై పారిశ్రామిక బ్యాంకు స్థాపనకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పరిశ్రమలమంత్రి అనగాని భగవంతరావుగారు నేడుపత్రికాప్రతినిధులకు తెలిపారు.

ఇట్టి బ్యాంకు స్థాపనకు రిజర్వు బ్యాంకాఫ్ ఇండియా అనుమతి అవసరం. దేనేక పరిశ్రమకు గూడా ఈ బ్యాంకే ఆర్థికసహాయాన్ని ఇవ్వగలదు దీని స్థాపన గూర్చి వివరాల రూపొందించడానికి ఈనెల 25 వ తేదీన సహకార, స్థానిక స్వపరిపాలన, రెవెన్యూ పరిశ్రమల శాఖల మంత్రుల సమావేశం జరుగగలదు అని సూచించారు శ్రీ భగవంతరావు.

కుటీర మరియు చిన్నతరహా పరిశ్రమలలో విద్యుచ్ఛక్తి వినియోగాన్ని జపాన్‌కువెళ్లి చూచివచ్చుటకు రాష్ట్రప్రభుత్వం కొందరు అధికారుల పంపదలుస్తున్నదని పరిశ్రమల మంత్రి అన్నారు. కుటీర పరిశ్రమల అభివృద్ధివల్లనే వాస్తవమైన ప్రగతి సాధ్యం కావున ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తున్నదని మన రాష్ట్రంలో ఈ పరిశ్రమల తెరవడానికి విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు.

ఫిజీ ఢాకాలో లేదట

అస లెక్కడున్నాడో కూడా తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియదట

ఢాకా, సెప్టెంబరు 3

నాగ విప్లవకారుడు ఫిజీ ఢాకాలో లేదని ఒకతూర్పు పాకిస్థాన్ అధికారి నిన్న వెల్లడించారు:

ఫిజీ ఢాకాలో ఉన్నట్లు వర్తమానమందిందనిభారతప్రధానిశ్రీ నెహ్రూ కావించిన ప్రకటనపై వ్యాఖ్యానించాల్సిందిగా విలేఖరులుకోరినప్పుడాతడు పై జవాబిచ్చాడు.

ఢాకాలో లేకపోవడమేకాకఫిజీ అసలు ఎక్కడున్నాడో ఏమిచేస్తున్నాడోకూడా తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికితెలియదనిఆఅధికారి తెలిపాడు

జాతీయ డిజైన్ల పోటీ 1958

హైదరాబాద్, సెప్టెం 3

ఈ పోటీని అఖిల భారత చేతి వృత్తుల బోర్డువారు నిర్వహిస్తున్నారు. భారతదేశం అంతటినుండి కళాకారులు చేతివృత్తులవారు పోటీలో పాల్గొనవచ్చు.

1. కాగితంమీద కనీసం 18"×12" సైజులో ప్రానిన డ్రాయింగు రూపంలోగానీ 2. తామున్నయంగాతయారుచేసిన వస్తువురూపం. లోగానీపోటీదారులుఎంట్రీలుపంపాలి

డిజైన్లు సొంతం అయివుండాలి. భారతీయ తత్వానికి అనుగుణంగా వుండాలి. అలంకరణ వగైరా విలువలకు ప్రాధాన్యము యివ్వాలి. దిగువ సూచించిన చేతి వృత్తులకు సంబంధించిన డిజైన్లు, వస్తువులు పంపవచ్చు.

1. చేతితో ముద్రించిన లేక పెయింట్ చేయబడిన వస్త్రాలు. ఎ. పిల్లల వస్త్రాలు, ఫర్నిషింగ్స్, దుస్తులు, బోర్డర్లు, చీరెలు డిజైన్లు. బి. సంప్రదాయంగా వస్తున్న కుట్టుపని విభాగాలను రంగులను అనుసరించిన ఎంబ్రాయిడరీ యింటిలోని వస్తువులకు ధరించే దుస్తులకు. 2. కుండలు:- ఎ. మట్టితోను, రాతితో నూ చేసిన గృహావసర వస్తువుల డిజైన్లు. బి. టెరకొట్టాస్కల్ప్చర్ - ఎత్తుగరిష్ఠ పరిమితి 18అం.3.అటవస్తువులు:-మధ్యతరహా వస్తువులు-ఎత్తు గరిష్ఠ పరిమితి 18 అం. ప్రతితరగతికి రు. 1000 లు. రు. 500 రు. 250, రు. 250 ల విలువగల నాలుగు బహుమతులు యిస్తారు.

ఎంట్రీలు 1959 జనవరి 15 లోగా న్యూఢిల్లీ జనపథ్‌లోని అఖిల భారత చేతి వృత్తుల బోర్డు డిజైన్ల డిప్యూటీ డైరెక్టరుకు అందునట్లు పంపించాలి. యితర వివరాలు సదరు అధికారివద్ద నుండి పొందవచ్చును.

అజంతా,ఎల్లోరాగుహల సందర్శనం

ఆంధ్రనుండి 600 మంది కిసాన్ల

ఔరంగాబాద్ రాక

ఔరంగాబాద్, సెప్టెంబర్ 3

అజంతా, ఎల్లోరా శిల్ప సౌందర్యాల్ని తిలకించేందుకు ఆంధ్ర ప్రదేశ్ నుండి 600 మంది రైతులు యాత్రగా ఈనెలనాల్గవ తేదీనఇక్కడికివస్తున్నారు

అలాగేయీశిల్పాన్ని వర్ణచిత్రాల్ని చూసే నిమిత్తం మైసూరులో జరుగుతున్న వ్యవసాయ పరిశోధకుల సమావేశానికి హాజరౌతున్న 70 దేశాలకు చెందిన 150 మంది ప్రతినిధులు కూడా ఆరవ తేదీన ఔరంగాబాద్‌కు రానున్నారు. (యు. పి ఐ.)

పదిమందికి మరణదండన శిక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 3

న్యాయమూర్తులు ఖమర్ హసన్ పి.జె.రెడ్డిగారలతో కూడుకొన్నఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి ఉపర చిన్నపుల్లప్ప మున్నగు పదిమందినిందితులకు కడపఅడిషనల్ సెషన్స్‌జడ్జిచే విధింపబడిన మరణదండనను ధృవీకరించినది.వీరు చెంచు చిన్న వెంకటరెడ్డి చప్పిండి చిన్నరాములు, బి.కూనిరెడ్డిని హత్యచేశారు.

తైపే, సెప్టెం 3

చైనా కమ్యూనిస్టు శతఘ్నులు టాంటుంగ్ దీవినుండి క్విమోయ్ దీవిపైకి యీ ఉదయం 158 రౌండ్లు పేల్చాయని జాతీయచైనాతటస్థశాఖ ప్రకటించింది.

అమెరికా సైనికశాఖ కార్యదర్శి విల్బర్ బ్రకర్ తన అగ్నేయాసియా పర్యటన సందర్భంగా రెండు దినాలు హాంగ్ కాంగ్‌లో ఉండి నేడు విమానములో సైగాన్‌కు వెళ్లారు. ఈనెల తైపేనుండి సోమవారంనాడు హాంగ్ కాంగ్ వెళ్ళారు.

ధాన్యపు దుకాణం యాజమాన్యానికై కొట్లాట

కూచ్‌బిహార్‌లో ఇద్దరిమృతి, 47 గురికిగాయాలు; కర్ఫ్యూ విధింపుకూడా

కలకత్తా, సెప్టెం 3

కూచ్‌బిహార్‌కు చెందిన దినహాటా ప్రాంతంలో ఒక ఆహార ధాన్యాల దుకాణం యాజమాన్యాన్ని గురించి రెండువర్గాల వారిమధ్య జరిగిన నిన్న కొట్లాటలో ఇద్దరు చనిపోయారు; మరో 47 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

ఉద్రిక్తమైన జనసమూహాన్ని పారద్రోలడానికి పోలీసులు ఐదుసార్లు యినాకాల్పులు జరుపాల్సివచ్చిందట.

కూచ్‌బిహార్ నగరంలో యీతీవ్ర పరిస్థితివల్ల 144 వ సెక్షన్ మాత్రమే కాక రాత్రి అంతా కర్ఫ్యూ విధించారు.

కొట్లాటల్లో స్థానిక బజారులోని కొన్ని దుకాణాలు, పోస్టాఫీసు ప్రజల దౌర్జన్యానికి గురైవారు మంటపెట్టగా తగులపడిపోయాయి. ఈ కొట్లాటల మూలంగా రైళ్ళరాకపోకలు కూడా నిలిపి వేయబడ్డాయి.

పోలీసు కాల్పులవల్ల ఎవరూ గాయపడలేదు. అర్ధరాత్రికి పరిస్థితి అంతా బాగుపడిందని యీ ఉదయం వార్తలవల్ల తెలుస్తున్నది. (యు.పి.ఐ)

కాచిగూడా మన్మాడ్ సెక్షన్

హైదరాబాద్, సెప్టెంబర్ 3

కాచిగూడా మన్మాడ్ సెక్షన్ మీటర్ గేజ్‌పై నేరుగా రైళ్ళ రాకపోకలు పునరుద్ధరింపబడినవని సెంట్రల్ రైల్వే నికింద్రాబాద్ డివిజనల్ హెడ్ క్వార్టర్స్ తెలుపుతున్నది.

రేడియోవిడిభాగాలు సెట్ల ఉత్పత్తి

హైదరాబాదునగరంలో పరిశ్రమ నెలకొల్పబడగలదని శ్రీ భగవంతరావు

హైదరాబాద్, సెప్టెంబరు 3

రేడియో పరికరాలు రేడియో సెట్ల ఉత్పత్తికై హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ స్థాపనకు మరియు కుటీర పరిశ్రమల పరిశోధనా సంస్థను స్థాపించడానికి మంజూరి లభించినదని పరిశ్రమల మంత్రి భగవంతరావుగారన్నారు.

ఇంకా ఫ్రాక్షనల్ హెచ్.పి. మీటర్లు, సన్నని ఇన్సులేటెడ్ రాగితీగె ఉత్పత్తికి పరిశ్రమల నెలకొల్పుటకు గూడా మంజూరి లభించినది. అయితే ఇవి రాష్ట్రంలో ఎక్కడ ఏర్పరచబడేది స్థలనిర్ణయం జరుగలేదు.

పారిశ్రామిక ఎస్టేట్ల ప్రగతిని సమీక్షిస్తూ వీరు హైదరాబాద్ నగరంలోని సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం, విశాఖ పట్టణంలోని పారిశ్రామిక ప్రాంతం, అభివృద్ధి పనులు ఒక నెలలోగా పూర్తి అవుతాయి. విజయవాడ సామర్లకోటలలో పారిశ్రామిక ఎస్టేట్ల నిర్మాణం కొనసాగుచున్నది. వరంగల్ సంధ్యాలలలోగూడా ఇట్టి ఎస్టేట్ల ఏర్పాటుకు ఆలోచింపబడుచున్నది.

రెండవ ప్రణాళికాకాలంలో పారిశ్రామిక ఎస్టేట్లకు రు. 70 లక్షలకుబదులుగా ఒక్కొక్క కోటిచొప్పున కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినది.

చిన్న తరహా పరిశ్రమల యూనిట్ల స్థాపనలో మూడు ఉద్దేశాలు ఉన్నాయని ఒకటి కళాకారులకు శిక్షణ ఇవ్వడం, ఈ పరిశ్రమలలో క్రొత్తపద్ధతులను అభివృద్ధికరమైన పరికరాల ఉపయోగాన్ని నేర్పడం వానిని ప్రవేశపెట్టడం, నాణ్యతను పెంపొందించుటకు పరిశోధనాస్కీముల ప్రోత్సహించడం, కొత్త పరిశ్రమల స్థాపనకు పైలెట్ స్కీముల అమలు పరచడం.

జులైమాసాంతానికే ఈఏడు కొత్తగా 65 సహకార సంఘాలు

హైదరాబాద్, సెప్టెం 3

సహకారమంత్రి నవాబ్ మెహిది నవాజ్‌జంగ్ నేడు విలేఖరులగోష్ఠిలో ముచ్చటిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో సహకారశాఖ కృషిని సమీక్షించారు.

విజయవాడలోని ఆంధ్రస్టేట్ సహకార బ్యాంకు, హైదరాబాదు ఎపెక్స్ సహకార బ్యాంకు వ్యవసాయ రుణాలకు ఉత్పత్తి విషయమై స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాల నివ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్రను నిర్వహించిన వన్నారు.

ప్రతి 12-15 సొసయిటీలకు ఒక సూపర్వయిజర్ ఉండేటట్లు సెంట్రల్ బ్యాంకులలో నియమించే అదనపు సూపర్వయిజర్లకు జీతాల్ని ప్రభుత్వం యిస్తున్నదని మంత్రి అన్నారు.

1958-59లో 100 పెద్దసైజు సహకార సంఘాల్ని నెలకొల్పాలని సంకల్పించడం జరిగింది. అందు జులై మాసాంతానికే 65 నెలకొల్పబడినవి. మిగిలినవి ఈ సంవత్సరమే నెలకొల్పబడుతాయి.

సహకార సంఘాల చట్టానికి సవరణ

అవసరమని ప్రభుత్వానికి సహకార సలహాసంఘ సిఫార్సు: ల్యాండ్ మార్గేజి బ్యాంకుల చటానికి కూడ సవరణ అవసరం

హైదరాబాద్, సెప్టెంబర్ 3

సహకార మంత్రి మెహిదీ నవాజ్ జంగ్ అధ్యక్షుడుగాగల ఆంధ్రప్రదేశ్ స్టేట్ సహకార సలహా సంఘం మద్రాసు సహకార సంఘాల చట్టం సెక్షన్ 9, 30 లకు, హైదరాబాద్ ల్యాండ్ మార్గేజి బ్యాంకుల చట్టం 60 వ సెక్షనుకు సవరణల్ని ప్రతిపాదించాలని ప్రభుత్వానికి సూచించినది.

రాష్ట్రానికి రిజిస్ట్రార్ తయారు చేసిన సహకార సంఘాల బిల్లు ముసాయిదాను పరిశీలించి 1958 అక్టోబర్ మాసాంతానికి సూచనలు చేయడానికి గాను 7 గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని సలహాసంఘం నియమించినది. రాష్ట్రంలో చేపలు పట్టేవారి సహకార సంఘాల్ని ప్రోత్సహించడానికి తగుచర్యల్ని సూచించవలసిందిగా ముగ్గురు సభ్యులతో మరో ఉపసంఘం నియమించబడింది.

హైదరాబాద్ కౌలుదారీ మరియు వ్యవసాయ భూములచట్టం 1950 లో వలె ఆంధ్ర భూసంస్కరణల బిల్లు సహకార సంఘాలు, భూమి గిర్వీ బ్యాంకులను భూమిపరిమితి నుండి మినహాయించాలని సలహా సంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

.....

మల్లాపల్లి- పెద్దూరు రోడ్డుకు మెటలింగ్

హైదరాబాద్, సెప్టెం 3

నల్లగొండ జిల్లాలోని మల్లాపల్లి-పెద్దూరు రోడ్డుకు, జడ్చర్ల-మిరియాలగూడెం 3వ సెక్షన్‌లో 16 1/2 మైళ్ళ పొడవున అంటే 61 వ మైలు నుండి 76-4 మైళ్ళ వరకు మెటలింగ్ చేయుటకు రు. 1,87,0000 ఖర్చును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రభుత్వం నిర్మిస్తున్న పారిశ్రామిక గృహాలు

అద్దె ఎక్కువనే కారణంగా కార్మికులు ఎక్కువమంది ప్రవేశించడం లేదట

హైదరాబాదు, సెప్టెం 3

కేంద్ర ప్రభుత్వ గృహవసతి మంత్రాంగం ప్రారంభించిన సబ్సిడీ పారిశ్రామిక గృహ నిర్మాణం పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం అట్టి గృహనిర్మాణ పనులకు 50 శాతము అప్పుగానూ, 50 శాతం సబ్సిడీగానూ కేంద్రం నుండి పొందగలదు.

1958 తెలంగాణాకు రు- 15 లక్షలు యేర్పాటు చేశారు. 1958 ఏప్రిల్ నుండి జూలై వరకూరు. 3,89 లక్షల ఖర్చయింది. జూలైలో రు.1.42 లక్షలు ఖర్చయింది. 1958-59లో 400 ఇండ్లు నిర్మించబడాలని సంకల్పించబడింది. జూలై మాసాంతానికి 53 యిండ్లు నిర్మించబడినవి. 131 యిండ్ల పని జరుగుతున్నది. 216 యిండ్ల విషయమై కంట్రాక్టర్లతో వివాదం కారణంగా పని నిలిచిపోయింది.

1958-59లో అంబర్‌పేట, సీతాఫల్‌మండి, చిక్కడపల్లి ప్రాంతాలలోనూ, వరంగల్, నిజామాబాద్, ఖమ్మంలలోనూ యిండ్లను నిర్మించడానికి నిర్ణయించబడింది. చిక్కడపల్లిలో 225 యిండ్ల నిర్మాణానికి మంజూరికాగా 196 యిండ్ల నిర్మాణం మార్చి మాసాంతానికేపూర్తిఅయింది.

అయితే పారిశ్రామిక కార్మికులు అద్దె ఎక్కువనే కారణంగా అయిండ్లలో ప్రవేశించడానికి నిరాకరిస్తున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో 300 యిండ్ల నిర్మాణం కొనసాగుతున్నది, ఈ సంవత్సరం రు. 3,46,779 యింతవరకూ ఖర్చయింది. రాజమండ్రి. ఆదోని (100)గూడూరు (50) నంద్యాల (50) లలో యిండ్లనిర్మాణం సాగుతున్నది.

పార్లమెంటు భవనంలో మరిమూడు చిత్రపటాలు

సెప్టెంబర్ 1న రాష్ట్రపతిచే ఆవిష్కరణ

న్యూఢిల్లీ, సెప్టెం 3

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ సెప్టెంబర్ 12న నేడిన పార్లమెంట్ హౌస్‌లోని సెంట్రల్ హాలులో స్వర్గీయులు దేశబంధు చిత్తరంజన్ దాస్, గురుదేవ్ గూటారు, శ్రీ సురేంద్రనాథ్ బెనర్జీ చిత్రపటాల్ని ఆవిష్కరిస్తారు.

—....

కూనూరులోని ప్రయోగశాల

అక్టోబర్‌లో హైదరాబాద్‌కు మార్పు

హైదరాబాదు, సెప్టెం 2

మద్రాసురాష్ట్రంలోని కూనూరులోగల పోషకఆహార పరిశోధనా ప్రయోగశాల అక్టోబరులో హైద్రాబాదుకు మార్చబడగలదు. ఉస్మానియా యూనివర్శిటీసమీపంలో తారా నాకా ప్రాంతాన ఈ ప్రయోగశాలకయి భవనాలు సిద్ధంగా ఉన్నాయి.

.....

కలరావల్ల 500 మంది మృతి

వరంగల్ తాలూకాలో పరిస్థితి

వరంగల్లు, సెప్టెం 3

వరంగల్లు తాలూకా వర్ధన్నపేట, రాయిపర్తి, పెరికేడు సోమారం, వంతిని ఇంకా తదితర 30 గ్రామాలలో కలరావల్ల యింతవరకు 500 మందికి పైగా చనిపోయి యుంటారని తెలుస్తున్నది. ఒక్క పెరికేడు గ్రామంలోనే దరిదాపు 200 మంది చనిపోయినారట.

మహబూబు అబాద్ తాలూకాలో నేవాల, నేరడ, మహబూబుఅబాద్, గజాల్‌పేట మొదలగు గ్రామాలలో యీ వ్యాధి చాలా ఉధృతంగా ఉన్నది. మొత్తం ఎంతలేదన్నా 100 మంది చనిపోయియుంటారు.

ఎనిమిది మంది హెల్తు ఇన్‌స్పెక్టర్లు కలరా నిర్మూలనకు ఆయా గ్రామాలకు వెళ్ళవారని అధికార వర్గాలు తెలిపాయి.

మలేరియా కూడా గ్రామాలలో అచ్చటచ్చట కలదు. "మలేరియా" వ్యాధి నిర్మూలనకు దాదాపు 1400 రూపాయలు గత యేడాది పురపాలక సంఘం మంజూరుచేసింది. కాని ఆ డబ్బు ఖర్చు చేయబడలేదని, డి. డి. టి. బజారులో దొరకటంలేదని ఒక ఆరోగ్య శాఖాధికారి తెల్పినారు. మురికిపేటలనిర్మూలనకూడా అంతంతగానే ఉన్నది (స్వ వి.)

—...

వన మహోత్సవం

గుండ్రాంపల్లి, సెప్టెం 3

గుండ్రాంపల్లి (నల్లగొండ జిల్లా) గ్రామములో ఆగస్టు 29న వన మహోత్సవం జరుపబడింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైతులు, గ్రామోద్యోగులు, యువజనులు శ్రీ కె నాగభూషణం (విలేజ్ లెవల్ వర్కర్) ఆధ్వర్యాన గ్రామములో సుమారు 800 చెట్లవరకు నాటిరి. విద్యార్థులకు పప్పు బెల్లం పంచిపెట్టబడినవి.

—

కస్టూమర్ ఇంజినీర్

ఎలక్ట్రిసిటి ఆఫీసు

శ్రీ ఎ. కిషన్ ప్రసాద్‌గారు అమూల్యాభిప్రాయాన్ని ఇలా వెల్యాచేస్తున్నారు, నేను నా కంటి అద్దముల కొరకు తరుచుగా హార్డింగ్ అండ్ కంపెనీ సికింద్రాబాదుకు పోవుచుంటిని, కాని కొందరు స్నేహితుల సలహాపై డాక్టర్ లుఖ్మాన్‌గారి నూతన షోరూం

జనతా ఆప్టీషియన్స్

నిజాంషాహిరోడ్‌కు పోయిఉంటిని, నేను ఒక దూరదృష్టి నాను అద్దముల చేయించితిని నిజానికి డాక్టర్ గారి పనితనము అనుభవము వారి పనితనము చూచి ముగ్ధుడనైతిని. వారు తన పనిగా భావించి, చేయుదురు ఈ కారణమున ప్రతివారికి నమ్మికకలుగును. అవసరము గ్రహించుటలో నేర్పరి, నా కంటి అద్దములు పేషంటు కంఫోండ్ నెంబర్ అయినను నాకు 24 గంటలలో ఇచ్చిరి. నేను ఇతరత్ర మిత్రులకు సలహా ఇవ్వట మేమనగా ప్రతివారు డాక్టర్ లుఖ్మాన్ గారి అనుభవముతో లాభపడగలరు. నేను వీరి విజయమును ఆకాంక్షిస్తున్నాను.

(సం)

తేది. 30-1-57

విలంబి సం॥ నిజశ్రావణ బ॥ సప్తమి రా.1-5 భరణి సా 2½ వర్జ్యంలేదు.

(శాలివాహన శకము: 18-6-1880 1958 సెప్టెంబరు 4 గురువారము.

భోజనాధికారం

"సమాజమును గూర్చి యోచన చేయనంతవరకు మనకు భుజించే అధికారం లేదు. అనేది ఒక మూల సిద్ధాంతము. ఈ సిద్ధాంతాన్ని బాలురకు బాల్యమునుండే నేర్పించాలి."

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 4 గురువారము

గోదావరి వరదలు

గోదావరి నది ఉప్పొంగి, వివిధ ప్రాంతాలలో గావించుచున్న బీభత్సమునుగూర్చిన వార్తలు పత్రికలలో ప్రకటితమగుచున్నవి మన దేశములోని ఇతర ప్రాంతాలనుండిగూడ నదుల వరదల వలన జరుగుచున్న నష్టముయొక్క వార్తలు ప్రతిరోజు ప్రకటితమగుచున్నవి. ఈ నదుల వరదలు మన దేశములో ప్రతి సంవత్సరము జరుగు సంఘటనలైనవి. వీని వలన అపారమైన జన నష్టము, ఆస్తి నష్టము జరుగుచున్నవి. ఈ నదుల ఉధృతమును అరికట్టి, ప్రజలను వార్షికమైన యీ కష్ట నష్టాలనుండి రక్షించవలసియున్నది.

ఈ గోదావరి వరదల ఫలితముగా ఆదిలాబాదు జిల్లాలోని కడం ప్రాజక్టుకు 1500 అడుగుల పొడుగున నలుబది యడుగుల లోతుకు గండ్లు పడి, కొన్ని గ్రామాలు కొట్టుకొనిపోయినవి. అధిక ఆహారోత్పత్తికి ఉపయుక్తమై, రైతులు పాలిటి కామధేనువు కావలసిన కడం ప్రాజక్టు మొదటి సంవత్సరమే యీ విధమైన సంక్షోభము కలుగజేయుట హృదయవిదారకమైన సంఘటన. ఈ సంఘటనలను స్వయముగా పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు యీ ప్రాజెక్టు ఇట్లు కాగలదని యెవరును ఊహించలేదని తెలిపినారు. ముఖ్యమంత్రిగారి అంచనా ప్రకారము ఇందు వలన జరిగిన నష్టము ముప్పది లక్షల వరకు ఉండగలదని వెల్లడియగుచున్నది. పూర్తి సమాచారము సేకరించుట జరిగినతరువాత, యీ నష్టము ఇంతకన్న యెక్కువగానేయుండగల అవకాశము కనుపించుచున్నది. మొత్తముమీద యీ నష్టము ముప్పది లక్షలకు తక్కువ మాత్రము కాదు. ఈ నష్టము సామాన్యమైనది కాదు. ఈ విధముగా నష్టముపొందిన ప్రాంతమునకు, ప్రజలకు కావలసిన సర్వ సహాయము జేయ వలసిన బాధ్యత ప్రభుత్వముమీద కలదు.

కడం ప్రాజెక్టు నిర్మాణమునుగూర్చి చాల కాలము నుండి ఎన్నియో ఆశలు పెట్టుకొనబడియుండెను. ఈ ఆశలు ఆచరణ రూపము దాల్చవ సిన మొదటి సంవత్సరమే ఇంత భారీ నష్టమునకు ప్రజలు గురికావలసివచ్చుట అత్యంత సంతాపకరము. ఈ ప్రాజెక్టు నిర్మాణములో యేమైన లోపములు జరిగినదేమోయను అనుమానించుటకు అవకాశము కలుగుచున్నది. నిపుణులైన వారిచేత యీ ప్రాజెక్టు నిర్మాణమును పరిశీలింపజేయవలసిన ఆవశ్యకత కలదు ప్రభుత్వము యీ విషయమై తగిన చర్య తీసికొనవలసియుండును.

గోదావరి వరద నీటి మట్టము అతివేగముగా పెరిగిపోవుచున్నందున రాజమండ్రి, ధవళేశ్వరము మున్నగు ప్రాంతాలకు ప్రమాదము గోచరించుచున్నదని తెలియుచున్నది పదిలక్షల ఎకరాల భూమిలో గల పంటలకు నష్టము కలుగు సూచనలు కనుపించుచున్నవి. ధవళేశ్వరము ఆనకట్ట ప్రమాదమును యెదుర్కొనుచున్నదనికూడ తెలియుచున్నది. గోదావరి తీరములోని అనేక గ్రామాలు ఖాళీ చేయబడినవి. భద్రాచలములోనికిగూడ నీరు ప్రవేశించినదని వార్తలు తెలుపుచున్నవి. ఈవిధముగా గోదావరి వరదలు, ఆదిలాబాదునుండి, భద్రాద్రి మీదుగా రాజమహేంద్రవరము వరకు వ్యాపించి, అపారమైన కష్టనష్టాలు కలుగజేయుచున్న పరిస్థితి యేర్పడినది. ఈ పరిస్థితి ప్రతి సంవత్సరము జరుగు సంఘటన కాకుండునట్లుగా నిరోధించవలెను. ప్రభుత్వము యీ విషయమై గట్టి చర్యలు తీసికొనవలసియుండును. గోదావరిని అదుపులో పెట్టుటకు కావలసిన ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమము సాధ్యమైనంత త్వరగా ప్రారంభము చేయవలసియుండును. పొంచంపాడు ప్రాజెక్టు ఇందుకు మొదటి మెట్టుగా నిర్మాణము కావలసియుండును

.....

దక్షిణాఫ్రికా కొత్త ప్రధాని డా॥ హెండ్రిక్

నాయకత్వంలో భవిష్యత్తు అంధకారంగా ఉంటుందని భారతీయ కాంగ్రెసు నాయకుని వివరణ

జోహాన్స్‌బర్గు, సెప్టెం 3

దక్షిణ ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు నాయకుడు డా॥ రడ్డూ దక్షిణాఫ్రికా ప్రధానిగా డా॥ హెండ్రిక్ నియామకంపై వ్యాఖ్యానిస్తూ అతడు వర్ణవిచక్షణకు మరింత ప్రముఖంగా చూపగలరని ఐరోపాయేతర ప్రజలు భయపడుతున్నారని పేర్కొన్నారు. దీనితో దక్షిణాఫ్రికా భవిష్యత్తు మరీ అంధకారమయమై పోతుంది.

ఈ కొత్త యుగంలో తెల్లవారు, రంగువారుకూడ ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

—

తెలంగాణ యువజన సంఘ సేవా కౌన్సిల్

8 వ తేదీన సమావేశం

హైద్రాబాద్, సెప్టెం 3

తెలంగాణ విద్యార్థులు, యువజన సంఘ సేవా కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఎం. ఎల్. ఏ. క్వార్టర్స్‌లోని భారత సేవక సమాజం కార్యాలయంలో జరుగుతుంది

ఈ సమావేశానికి విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ భారత సేవక సమాజ్ సలహాదారుడైన కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు, జటప్రోలు రాజా జగన్నాథరావు (తెలంగాణ శాఖ కన్వీనర్) ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

కర్నూలామైదాన్‌లో సెప్టెంబర్ 1వ తేదీన రిజాలాల సభలో హోంమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి (రిజాలో కూర్చున్నారు) ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. నాటినుండే సికింద్రాబాదులో రిజాలప్రవేశం ప్రారంభమైంది. (ఫొటో: స్టోనీ ఆర్టిస్టు స్టూడియో)

గత అయిదేళ్ళలోనూ 10 లక్షల మందికి పైగా ఉద్యోగాలు

దేశంలో ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీల కృషి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

"గడచిన అయిదేళ్ళలోనూ 10,32,420 మంది నిరుద్యోగులకు ఉద్యోగ సాధక కేంద్రాలు ఉద్యోగాలు చూపించాయి. ఆ ఉద్యోగాలు మొత్తం వెయ్యి రకాలు. పారిశ్రామిక సిబ్బందిగానూ, పర్యవేక్షక సిబ్బందిగానూ, గుమాస్తాలుగానూ, అధ్యాపకులుగానూ వారిని నియమించారు. వృత్తినైపుణ్యంగలవారికీ, అనైపుణ్యం లేనివారికీ కూడా ఉద్యోగాలు చూపించారు.

గత అయిదేళ్లలోనూ, మొత్తం 91,26,659 మంది నిరుద్యోగులు ఉద్యోగ సాధక కేంద్రాలలో తమ పేర్లను రిజిస్టరు చేసుకున్నారు. అదే కాలంలో వివిధ సంస్థలలో 15,62,586 ఖాళీలున్నట్లు ఉద్యోగ సాధక కేంద్రాలకు తెలియజేశారు.

ఇప్పుడు దేశంలో 202 ఉద్యోగ సాధక కేంద్రాలున్నాయి. వాటిపై సగటున ఏడాదికి 37,96 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు.

లోకసభలో శ్రీ మోహన్ స్వరూప్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి, శ్రీ అలీదాలి పైసమాచారం తెలియజేశారు.

నేషనల్ అట్లాసు కొత్త సంపుటాలు

నేషనల్ అట్లాస్ కొత్త సంపుటిలో మొత్తం 300 పుటలుంటాయి. వాటిలో 180 పుటలు ద్వితీయ ప్రణాళికా కాలంలో పూర్తి అవుతాయి. మొత్తం 16 పుటలుగల మొదటి మూడు రకాల సటాలకు సంబంధించిన పని సాగుతోంది అని రాజ్యసభలో శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానంచెబుతూ శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ తెలియజేశారు.

నేషనల్ అట్లాస్ హిందీ సంపుటి మూడువేల ప్రతులు ముద్రించారనీ, వాటిలో 496 ప్రతులను అప్పుడే విక్రయించారనీ కూడా ఆయన చెప్పారు.

విదేశాలకు చెల్లించవలసిన బాకీ మొత్తాలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోని మొదటి రెండు సంవత్సరాలలో భారీ యంత్రాల దిగుమతికి మనం తీసుకున్న విదేశ ఋణాల మొత్తం 148 కోట్ల రూ. లు అని కేంద్ర ఆర్థిక ఉపమంత్రి, శ్రీ బి. ఆర్. భగత్ లోక్‌సభలో శ్రీ త్యాగి అడిగినప్రశ్నకుచెప్పిన సమాధానంలో వెల్లడించారు.

1958 ఏప్రిల్ 1టవ తేదీ నాటికి ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో మనం దిగుమతి చేసుకున్న వాటిని యింకా చెల్లించవలసిన మొత్తం సుమారు 687 కోట్ల రూ లు దిగుమతి చేసుకున్న భారీ యంత్రాల కొనుగోలుకు అయివున్నది.

ప్రభుత్వం దిగుమతి చేసుకొన్న భారీ యంత్రాలు, యితర సరుకులకు వివిధ దేశాలకు 1958 మార్చి 31 వ తేదీనాటికి చెల్లించవలసిన మొత్తాలు దేశాల వారీగా యీ క్రింద యివ్వబడింది. ప్రైవేటు రంగంలో దిగుమతి చేసుకొన్న వస్తువులకు చెల్లించవలసిన మొత్తాల వివరాలు అంతలేదు.

ప్రభుత్వ దిగుమతులకు వివిధ దేశాలకు 1958 మార్చి 31 వ తేదీనాటికి చెల్లించవలసిన మొత్తాల వివరాలు:

అమెరికా 25.72, బ్రిటన్ 237 34 పశ్చిమ జర్మనీ 82 21, ఫ్రాన్సు 27.68, జపాను 12.35, స్విట్జర్లాండు 4.67, రష్యా 51.72, ఇటలీ 12.98, యుగోస్లావియా 6 27, ఆస్ట్రేలియా 5.42, బెల్జియం 5.86, చెకోస్లావాకియా 3 50, పోలెండు 3.24, స్వీడను 0.91, హంగరీ 0.34. కెనడా13 84, ఆస్ట్రియా 0 24, డెన్మార్కు 0.20, నార్వే 0.49, హాలండు 0 43 టూర్కు జర్మనీ 0 68, ఇతర దేశాలకు చెల్లించవలసిన మొత్తం 50 95, పూర్తి మొత్తం 546 54.

—....

తపతీ నది వరదల తగ్గు ముఖం

సూరత్, సెప్టెం 3

తపతీ నది వరదలు గత రాత్రి నుండి తగ్గు ముఖం పట్టినవి. నీటిమట్టం 97 అడుగులనుండి 89 అడుగులకు నేడు తగ్గింది. అయితే బొంబాయి-అహ్మదాబాద్ గ్రాండ్ ట్రంక్ రోడ్డు యింకా నీట మునిగే ఉన్నది. చోర్యాసి, ఓల్పాడ్ గ్రామాలు యింకా నీటితో మునిగి ఉన్నవి.

డాక్టర్ హిందూ విశ్వవిద్యాలయం బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెం 3

సెలెక్టు కమిటీనుండి నివేదించబడిన రీతిని కాశీ హిందూ విశ్వవిద్యాలయం బిల్లు రెండు రోజుల చర్చ అనంతరం లోకసభలో నిన్న ఆమోదించబడింది

చర్చ సందర్భంగా ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ అలా బిల్లును త్రోసిపుచ్చితే కాశీ హిందూ విశ్వవిద్యాలయానికి కూడా తిలోదకాలివ్వాల్సి వస్తుందన్నారు. ముదలియార్ కమిటి నివేదిక తప్పక అమలుపరచబడాలనీ లేకుంటే కాశీ హిందూ విశ్వవిద్యాలయానికే కాక విశ్వవిద్యాలయ విద్యకు తద్వారా సాధారణ విద్యా పద్ధతులకే దెబ్బతగులుతుందని ప్రధాని పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయ పరిపాలనా విధానాన్ని పునర్వ్యవస్థీకరించే సమగ్రమైన బిల్లు 6-8 నెలలలో సభవారి ముందుంచబడగలదని నెహ్రూ ఆశించారు.

—

అదనపు వాతావరణ ప్రదేశం

అంతర్జాతీయ సహకారాన్ని గురించి జనరల్ అసెంబ్లీలో ప్రముఖ స్థానమివ్వాలని అభ్యర్థన

న్యూయార్క్, సెప్టెం 3

ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జి వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో అదనపు వాతావరణ ప్రదేశం విషయమై అంతర్జాతీయ సహకారాన్ని గురించి ప్రశ్నకు అజండాలో ప్రముఖ స్థానం యివ్వవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శిదాగ్ హామర్షెల్డునుకోరారు

స్పుత్నిక్‌ల ప్రయోగంలో అదనపు వాతావరణ ప్రదేశం విషయం మానవులందరికీ సంబంధించినట్టిది. అది ప్రతి జీవిత్జీవితంపైనా ప్రభావాన్ని వేస్తుంది

అందువలన ఈ విషయమై సమితి నియమాలకు లోబడి అంతర్జాతీయ సహకారానికి కృషిచేయాలని లాడ్జి కోరారు.

గోదావరి వరదల నివారణ మార్గాలు

పోలవరం శాసనసభ్యుడు శ్రీ పుసులూరి కోదండ రామయ్య సూచన

హైద్రాబాదు, సెప్టెం 3

శ్రీ పుసులూరి కోదండరామయ్య (ఎం-ఎల్-ఏ) యిలా వ్రాస్తున్నారు:

1958 సం॥ నుండి ప్రతి సంవత్సరం గోదావరికి వరదలు వచ్చుచున్నవి గోదావరికి మెరకవేయుటచే 60, 61 అడుగులు రాజమహేంద్రవరం రైలు వంతెన వద్దకు వచ్చుటతోడనే గోదావరికి రెండు వైపులనున్న ప్రజలు 1958 సంవత్సరపు వరదల భీభత్సం జ్ఞాపకంవచ్చి మిక్కిలి భీతిచెందుతున్నారు. 1-9-58కి రాజమండ్రి వంతెనవద్ద 60 అడుగులు దాటుచున్నది. పోలవరం చుట్టుముట్టుచున్నది. పాతపోలవరంలోని మిక్కిలి పల్లపు ప్రదేశములలోకి నీరు వచ్చుచున్నది. పోలారం మొదలు పాపికొండల వరకూ గోదావరికి రెండు వైపులావున్న గిరిజనులు గ్రామాదులతో రాకపోకలు కట్టుపడినవి. అచ్చట ప్రజల స్థితిగతులు తెలిపే అవకాశం తిరిగి గోదావరితగ్గి రాకపోకలు ఏర్పడితేనే!

గత సంవత్సరంవలెగాక నేను యీ సంవత్సరం యీ విషయాలు ప్రభుత్వ దృష్టికి ముందుగానే 11-8-58న శాసన సభలో విరామ తీర్మానం ద్వారాను, గవర్నరుగారికి యభివందనల తెలుపు తీర్మాన ప్రసంగములోనూ, ప్రశ్నోత్తర సమయములోనూ తీసుకువచ్చాను. ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రిగార్లు ఈ విషయంలో తగుశ్రద్ధ తీసుకొని ప్రజలకు సహాయపడుదుమని చెప్పినారు.

గత సంవత్సరం అనంతరామన్ గారిని యీ వరదల నివారణ విషయములు విచారించి తగు సూచనలు యిచ్చుటకు ప్రభుత్వం పంపినది. శ్రీ అనంతరామన్ యేమి సూచించినది? దానిపై ప్రభుత్వము యేమి చర్యతీసుకున్నది? యింతవరకు విశదంకాలేదు తిరిగి వరదలు వచ్చిపడినవి. ఇప్పుడు యేమి అనాలో ఏమి చెయ్యాలో తోచుటలేదు. ఇప్పుడైనా ప్రభుత్వం యీ దిగువ విషయాలు వెంటనే చేయించుటకు ప్రార్థించుచున్నాను.

1 పోలవరం రోడ్డు ఎత్తు చేయించుట.

2. కడం కాలువవద్ద దక్షిణంగా ఏటిగట్టు మొదలు తూర్పున హైరోడ్డు వరకు ఎత్తుచేసి కంకరవేసి కట్టదిట్టం చేయుట.

3. గోదావరి వరద గ్రామంలోకి వచ్చునప్పుడు ప్రజలు వారి సామానువారు తీసుకొని సులువుగా ఏటిగట్టుకు పోవుటకు రాంపులు.

4. కచేరికి పోవురోడ్డు రాంపులు.

5. హరిజనవాడ, నూతన గూడెములవారికి మరొక రాంపులను తగినంత యెత్తువేయుట.

6. పోలవరంనుండి గోదావరి పై భాగములో నివసించు గిరిజన తదితర గ్రామాదులవారు మెరక ప్రదేశములకు పోవుటకు పడవలను ఆయా గ్రామములవద్ద సిద్ధంగా ఉంచుట.

7. వరద కాలంలోనూ వరదలు తగ్గిన వారం పదిరోజుల వరకు వారికి కావలసిన బియ్యం, పప్పు, ఉప్పు,కిరసనాయిలు వగైరా నిత్యావసర వస్తువులు ఆయా గ్రామాదులలో నిల్వవుంచి వారికిఅందుబాటులో వుంచుట.

8. వ్యాధులు రాకుండా వుండుటకు తగుచర్యలు వ్యాధులు తగులుటతోడనే వైద్య సహాయం వసతులు కల్పించుట.

.....

మంచిర్యాలవద్ద మూడు గ్రామాల ముంపు

గోదావరి వరదల ఉధృతం

మంచిర్యాల, సెప్టెం 3

ఆదిలాబాదు జిల్లా నుండి ప్రవహించుచున్న గోదావరి రెండురోజుల నుండి పొంగుచున్నందువల్ల అనేక గ్రామాలు మునిగిపోయినవి. మంచిర్యాల దగ్గరగల వేంపల్లి, నస్పూరు గ్రామాలు, పాత మంచిర్యాల దాదాపు సగంకన్న ఎక్కువ మునిగినందున ఖాళీచేయవలసి వచ్చినది. నిర్మల్ వెళ్ళేబస్సుల రాకపోకలు నిలిచిపోయినవి. మంచిర్యాల, రాళ్ళవాగు వేంపల్లె వాగువంతెనలపై ఒక మనిషి ఎత్తు నీరు ప్రవహించుచున్నది. మకోడి స్టేషన్ దగ్గర రైల్వేవంతెన తెగిపోయినందున రైళ్ళు మంచిర్యాల, బెల్లంపల్లులనుండి మరలిపోయినవి ప్యాసింజరుమాత్రం సిర్పూర్—కాగజ్ నగర్ వరకు వెళ్ళి తిరిగి ఖాజీపేట చేరుకున్నది.

ఈ వరదలవలన దాదాపు ముప్పది వేల రూపాయలవరకు నష్టము సంభవించినది. వేంపల్లి గ్రామములో దాదాపు 75 గుడిసెలు, 10 ఇండ్లు కూలిపోయినవి. నస్పూరు గ్రామములో దాదాపు 50 గుడిసెలు, ఇండ్లు కూలిపోయినవి. దీనివలన ఖుష్కి పంటలకు నష్టము సంభవించినది.

(మా.వి)

ద్వారపాలికలు: ప్రాచీన శిల్ప సౌందర్యం

స్త్రీ ఉద్యోగులకు యువతీ మండలిచే హాస్టలు నిర్మాణం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిచే శంకుస్థాపన

హైద్రాబాద్, సెప్టెంబర్ 3

సంఘ సంక్షేమం, సాహితీ రంగాలలో స్త్రీలు విరివిగా పాల్గొంటున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు హర్షం వెలిబుచ్చారు. స్త్రీలు యిదే విధంగా పురోగమిస్తుంటేవారు పురుషులకంటే వెనుకబడటం అనేది ఉండదు.

ముఖ్యమంత్రి ఆంధ్రయువతీ మండలి హాలువద్ద ఉద్యోగాలుచేసే స్త్రీల హాస్టలుకు శంకుస్థాపనంగావిస్తూ ఏ నిర్మాణపనినైనా ప్రారంభించడంకష్టం కాదనీ, కాని దాన్ని పూర్తి చేయడానికి పట్టుదలఅవసరమనీ అన్నారు.

ఉద్యోగాలకై గ్రామాలు, పట్టణాలనుండి వచ్చేవారికి కూడ హాస్టలులో ఉండే సౌకర్యం కలిగించాలని ఆయన కోరారు.

శంకుస్థాపన సభకు అధ్యక్షతవహించిన హోంమంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి ఉద్యోగాలు చేసే స్త్రీలకు, కళాశాలలు, పాఠశాలలలో చదివే బాలికలకు హాస్టల్స్ అవసరం చాల ఉన్నదన్నారు. నిజాంపాలనలో తెలుగు సంస్థల స్థాపనకు ఎన్నో యిబ్బందులు ఎదురయ్యేవనీ, ఒకప్పుడు నారాయణగూడ బాలికల ఉన్నత పాఠశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధించడానికి ప్రయత్నం జరపవలసి వచ్చిందనీ ఆయనన్నారు. ఆయన సమష్టి కృషిని అభినందించారు. ఈ హాస్టలు త్వరలో నిర్మించబడగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీమాడపాటి హనుమంతరావు ఈ కృషిజయప్రదం కావాలని ఆకాంక్షించారు.

రాణి సరళాదేవి శంకుస్థాపనం గావించవలసిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

ఆంధ్రయువతీ మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎల్లా ప్రగడ సీతాకుమారి, (ఎం. ఎల్. ఏ) మండలికి బూర్గుల దంపతులు చేసిన సహాయాన్ని ఉగ్గడించారు.

ఆంధ్రయువతీ మండలి మహిళల సంక్షేమానికి వివిధ రీతులలో కృషిచేస్తున్నది శిశు విహార్, టైలరింగ్, చాపల అల్లిక, హిందీ, సంగీతం, నృత్యం మున్నగు వాటికి ప్రత్యేక తరగతుల్ని నిర్వహిస్తున్నది ఉద్యోగం చేసే స్త్రీలకు హాస్టలును నిర్మించడానికి మండలి యిప్పుడు పూనుకొన్నది. దీనికి ఉదారులు విరివిగా విరాళాలు యివ్వగలరని ఆశించబడుతున్నది. సంఘ సంక్షేమకోర్డు రు. 15,000ను మంజూరి చేసింది. యువతీ మండలికూడ మరో అంత మొత్తాన్ని సేకరించి ఈ నిర్మాణాన్ని చేపట్టవలసి ఉంది రు. 100 యిచ్చిన వారు జీవిత సభ్యులుగా చేరాలని మండలి విజ్ఞప్తి చేస్తున్నది.

(ఎ-ఎన్-ఎస్)

పంచాయతీ కమిటీ హృదయ పరివర్తనకై గ్రామ మహిళల సత్యాగ్రహం

అహ్మదాబాద్, సెప్టెం 3

వీధుల్లో ఇళ్ళ ముందున్న మురికిని, చెత్తను తొలగించి వేయడంలో అశ్రద్ధ నిర్లక్ష్యం చూపుతున్న పంచాయతీబోర్డు వారి హృదయ పరివర్తనను సాధించే నిమిత్తం ఇక్కడికి సమీపంలోని ఒక గ్రామంలో గల 50 మంది మహిళలు పంచాయతీ కార్యాలయంముందు సత్యాగ్రహం చేస్తున్నారు. వీరు భజనలు, రాంధున్ గానం చేస్తూ వర్షానికికూడా చెదరకతమ సత్యాగ్రహాన్ని కొనసాగిస్తున్నారు.

(యు.పి.ఐ)

.....

పద్మశాలీ సేవా సంఘం

సిద్దిపేట, సెప్టెం 3

సిద్దిపేట శ్రీ భక్త మార్కండేయ దేవాలయ శంకుస్థాపనోత్సవము శ్రీ మచ్చ శంకరయ్యచే కావింపబడినది. తదనంతరం శ్రీ శంకరయ్య అధ్యక్షతన పద్మశాలీ సేవాసంఘం ఎన్నికలు జరుపబడి ఈ దిగువ పేర్కొనబడిన వారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు: మచ్చ శంకరయ్య, ఉపాధ్యక్షులు: గుండు గౌరయ్య కార్యదర్శి: రచ్చ కిష్టయ్య, సహాయ కార్యదర్శి: వడ్డేపల్లి అనంతరాములు, కోశాధికారి: మేడ్గు సుదర్శనం, కార్యవర్గ సభ్యులు: లగిశెట్టి సత్యనారాయణ, ఇరుకుల్ల చంద్రయ్య, పెద్ది సుందరయ్య, బేతి రాజయ్య, బల్లబాల్ నర్సు, పెండెం నారాయణగారలు.

(ఒ-వి)

—

కొత్తగూడెంలో శ్రీ మందుముల

కొత్తగూడెం, సెప్టెం 3

కొత్తగూడెం పట్టణ కాంగ్రెసు కమిటీవారు, రవాణాశాఖామాత్యులు శ్రీ మందుముల నరసింగరావు ఆగస్టు 31 వ కొత్తగూడెం వచ్చిన సందర్భముగా శ్రీ సంజా వెంకటేశం (పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు) కార్యకర్తల సమావేశమును ఆంధ్రప్రదేశ్ కోల్ మైన్స్ వర్కర్సు ఫెడరేషన్ కార్యాలయమునందు ఏర్పాటు చేసిరి. సమావేశమునకు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీయస్. నారాయణరెడ్డి అధ్యక్షత వహించిరి. సమావేశ అధ్యక్షులు, కార్యకర్తల కష్టములు, కార్మికుల కష్టములు, రోడ్లు విషయములను గురించి మంత్రి దృష్టికి తీసికొనివచ్చిరి.

కార్మిక కుటుంబాల జీవన పరిస్థితుల సర్వే

గుంటూరు, హైద్రాబాదు, గూడూరు మున్నగు 50 కేంద్రాల్లో

న్యూఢిల్లీ, సెప్టెం 3

ఫాక్టరీలలోనూ, గనులలోనూ, తోటలలోనూ పనిచేసే కార్మికుల కుటుంబ జీవన పరిస్థితులను పరిశీలించేందుకు భారత ప్రభుత్వం దేశంలో 50 కేంద్రాలలో సర్వే ప్రారంభించిందని కేంద్ర కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది

సర్వే జరిగే యీ యాభై కేంద్రాలలోనూ గుంటూరు, హైద్రాబాద్, గూడూరు ప్రాంతాలు ఉన్నాయి

కార్మికుల జీవనస్థాయిని గురించి తెలుసుకునేందుకూ, వివిధ కేంద్రాలలో కార్మిక తరగతుల వాడకంవస్తు ధరల సూచికలను ఒకే ప్రాతిపదికపై తయారు చేసేందుకూ యీ సర్వే జరుగుతుంది. దేశానికంతకూ కూడా వర్తించే కార్మిక తరగతుల వాడకం వస్తుధరల సూచికనుకూడా తయారు చేస్తారు ఒక ఏడాదిపాటు జరిగే యీ సర్వేను జాతీయ నమూనాసర్వే వ్యవస్థ నిర్వహిస్తుంది. ఈ సర్వేలను జరపడంలో సహకరించవలసిందని ఇందుకు సంబంధించిన వర్గాల వారిని భారత ప్రభుత్వం కోరుతోంది.

కృష్ణాజిల్లా నిర్మాణ కార్యకర్తల సమావేశము

విజయవాడ, సెప్టెం 3

విజయవాడలోని ఆంధ్రరత్నభవనమందు ఆగస్టు 27న శ్రీ ప్రభాకర్ అధ్యక్షతను కృష్ణాజిల్లా నిర్మాణ కార్యకర్తల సమావేశము జరిగినది. సమావేశ ఉద్దేశములను గురించి శ్రీ సాధు సుబ్రహ్మణ్యం తెలియజేసిరి. సంఘ ఆశయములను గురించి శ్రీ వి. వీరబ్రహ్మము తెలియజేసిరి. శ్రీ పరిభాకర్ జిల్లా సంఘము ఏర్పడవలసిన విధానము సర్వోదయ మండలి ఆశయములు సర్వోదయ ఆశయములు, సర్వోదయ పాత్రను గురించి తెలిపిరి. ఆర్థిక సమానతను గురించి శ్రీ గోపరాజు రామచంద్రరావు, వ్యవసాయమును గురించి శ్రీ ముప్టిలక్ష్మీనారాయణ, శ్రమదానము గురించి శ్రీ ఏర్నేని సూర్యనారాయణ ఇంకను శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి, శ్రీ మానేపల్లి మల్లిఖార్జునుడు మాట్లాడిరి.

కృష్ణజిల్లా నిర్మాణ కార్యకర్తల సంఘమునకు ఈ క్రింది కార్యవర్గము ఏర్పాటు చేసుకొనిరి.

ముప్టి లక్ష్మీనారాయణ (అధ్యక్షులు), వేమూరి రాధాకృష్ణమూర్తి మానేపల్లి మల్లిఖార్జునుడు (కార్యదర్శులు), రాయని రాములు. ఏర్నేని దమయంతి, పూటుకూరి నరసింహారావు, సాధుసుబ్రహ్మణ్యం (సభ్యులు).

మరో టర్కీ మంత్రి రాజీనామా

అంకారా, సెప్టెం 3

టర్కీ మంత్రి కాఫ్ నిన్న రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది ఎట్టి కారణం తెలపకుండా 48 గంటలలో రాజీనామా యిచ్చిన రెండో టర్కీ మంత్రి యీయన. పరిశ్రమల మంత్రి సతిని కిర్కాలి గత సోమవారం నాడు రాజీనామా ఇచ్చారు.

కాలఫ్ ప్రధాని మెండెర్స్‌కు సన్నిహితుడైనందున ఆయన రాజీనామా అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

హిందీప్రేమి మండలి

కర్నూలు, సెప్టెం 3

మండలి యాజమాన్యాన నడుపబడు శ్రీ వెంకటేశ్వర హిందీ విద్యాలయ విద్యార్థులు, విద్యార్థినులు కలసి ఆగస్టు 29న సత్రాంత సమావర్తనోత్సవము జరుపుకొనిరి.

ఆ సందర్భమున వారు తమ అధ్యాపకుల సన్మానార్థము తేనీటి విందు నొసంగిరి. విద్యాలయ అధ్యాపకులు శ్రీ కె.వి. శివశర్మ విద్యార్థుల నాశీర్వదించి, ఇతోధిక శ్రద్ధతో హిందీ నభ్యసించి హిందీ ప్రచారోద్యమమును నిమముడింపజేయ ప్రోత్సహించిరి.

విద్యార్థుల తరపున శ్రీ యస్. సూర్యనారాయణ, విద్యార్థినుల తరపున శ్రీమతి జి. సరస్వతీదేవి అధ్యాపకులకృషి నికొనియాడిరి. కుమారి జె. ఆశీర్వాదమ్మ ధన్యవాదములర్పించిరి.

వ్యాయామ శిక్షణను నిర్బంధపరిచే వీల్లేదు

ఇప్పటికే నిర్బంధ పాఠ్యక్రమాలతో సతమతమౌతున్న విద్యార్థుల కది మరింతభారమని విద్యామంత్రి

(మా వి)

కర్నూలు, సెప్టెం 3

"భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ యన్. సి. సి విద్యార్థులే అగ్రస్థానాన్ని అలంకరించారు" అని ఉస్మానియా కళాశాల హాలులో జరిగిన కర్నూలు జిల్లా వ్యాయామ శిక్షణ ఉపాధ్యాయుల వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ యస్. బి పట్టాభి రామారావు వక్కాణించారు.

ఈమహాసభ ఆగస్టు 30న జరిగింది. తర్వాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు జిల్లా వ్యాయామ శిక్షణ సంఘ అధ్యక్షులు శ్రీ మధ్గూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి) మంత్రులు శ్రీ డి సంజీవయ్య, శ్రీ యస్. బి.పి పట్టాభి రామారావులకు స్వాగతమిస్తూ ఈ సంఘావశ్యకతను గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య మహాసభను ప్రారంభించారు.

తదుపరి స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వ్యాయామ శిక్షణాధికారిణి కుమారి పి. సావిత్రి బాయి మెమోరాండమును మంత్రికి సమర్పించింది. అందులో ఇలా ఉంది:

"విద్యార్థుల వ్యాయామ శిక్షణాభివృద్ధిలో ప్రభుత్వము తగు శ్రద్ధ చూపనందున, యీ శిక్షణ యందు ప్రతివారికి నిరాశ కలుగుతున్నది. ఇందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అన్ని విధాలా ఉత్తీర్ణులయినప్పటికిన్నీ, సర్వీసుఉన్నప్పటికి, "ప్రమోషన్"లు లేకపోవడంవల్ల ఈ పదవిపైన చాలమందికి నిరుత్సాహము కలుగజేస్తున్నది. జిల్లాలోని చాల ప్రాంతాలలో పాఠశాలలకు ఆటస్థలాలు యిప్పటికినిలేవు. విద్యార్థులు, విద్యార్థినులున్న పాఠశాలలో బొత్తిగా వ్యాయామశిక్షణనే నేర్పడము లేదు. అలాంటప్పుడు అక్కడ ప్రత్యేకంగా స్త్రీలనే నియమించడము శ్రేయస్కరము ఈ ఉపాధ్యాయులకు ప్రత్యేకించిన దుస్తుల కోసం కనీసం రు. 10 లయినా ఎక్కువగాయిస్తూ వ్యాయామ శిక్షణలో కూడా నిర్ణీతమైన మార్కులు వస్తేనే ఉత్తీర్ణులగుదురనినిర్బంధాన్ని పెట్టాలి. ఈ విషయాలు సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేయాలి.

తదుపరి మంత్రి శ్రీపట్టాభి రామారావు ఉపన్యసిస్తూ "భారత దేశంలోని బాలబాలికలు మంచి యోధులుగా తయారు కావాలంటే వ్యాయామ శిక్షణ విద్యార్థిదశలో పొందుటమేలనీ కాబట్టే యీవాడు మన ప్రభుత్వము కళాశాలలను ప్రారంభించడమే గాక, ప్రత్యేకశ్రద్ధతో వ్యాయామ శిక్షణకే కొంతధనాన్ని ఖర్చు పెట్టుతున్నదని అన్నారు.

వ్యాయామశిక్షణ ఉపాధ్యాయుల ప్రమోషన్‌లను గురించి ప్రస్తావిస్తూ ఆయన "ఈ ప్రమోషన్‌లను చేయాలంటే చాలకష్టము కాని బి. యిడి చదువని ఉపాధ్యాయులు కూడా తెలివిగలవారే కాని వ్యాయామ శిక్షణ, మరల బి. యిడి చదివిన ఉపాధ్యాయులనే ప్రధానోపాధ్యాయులుగా వేయమనడముసముచితము కాదు. వ్యాయామ శిక్షణను నిర్బంధంగా పెట్టితేవిద్యార్థులు చదువలేరు. ఇప్పుడే తెలుగు, లెక్కలు, హిందీ పెట్టినప్పుడే ఈ సంవత్సరము స్కూలుఫైనల్‌లో ఎక్కువశాతము రాలేకపోయింది. కాని స్త్రీల కళాశాలలో కూడా వ్యాయామశిక్షణ పొందడం మంచిది. నృత్యములాంటి కళలను నేర్చుకోవడము మరింతమంచిది. కాని, సాధారణంగా స్త్రీల వ్యాయామశిక్షణ ఉపాధ్యాయినులు మాత్రము ఉద్యోగము వచ్చేవరకు పనిలోవుండి, పెండ్లిఅయిన వెంటనే ఉద్యోగానికి రాజీనామా యిచ్చి వెళ్ళడమునేనుచూస్తున్నాను- కాబట్టి స్త్రీలు శారీరకంగా, ఆరోగ్యకరంగా బాగుపడేందుకు పెండ్లి చేసుకోవడముమాని, స్త్రీలకోసం త్యాగం చేయాలి" ప్రారంభంలో శాసన సభ్యులుఅయి అయ్యపురెడ్డి, శ్రీ సి. పి. తిమ్మారెడ్డి ఉపన్యసించారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జె రామచంద్ర చారి వార్షిక నివేదికను సమర్పించారు.

తర్వాత వినోద ప్రదర్శనాలు జరిగినవి.

వెల్టుర్తినుండి శ్రీ యం. శేషన్న ఆధ్వర్యమున ముడిఇనుము పనివారలంతావచ్చి కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు తమ కష్టాలను తెలుపుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. మంత్రి సమాధానమిస్తూ శ్రీ జిల్లా కలెక్టరుగారిని సహకరించుమని చెప్పారు.

కర్నూలుకునీటిసరఫరాకై 5 లక్షలు మంజూరీ

రాయబార వర్గానికి స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

కర్నూలు, సెప్టెం 3

"కర్నూలు పట్టణానికి నీటిసరఫరా నిమిత్తము ప్రభుత్వము నుండి రు 5 లక్షలు మంజూరుఅయినది. త్వరలోనే ఆదనం కర్నూలు మున్సిపల్ కమిషనర్‌కు వస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య కర్నూలు పురపాలక సంఘ రాయబార వర్గానికి తెల్పారు. ఆ రాయబార వర్గములో అధ్యక్షులు శ్రీ మహబూబ్ అలీఖాన్, శ్రీ యస్. రామలింగయ్య (పట్టణ కాంగ్రెసు కార్యదర్శి) శ్రీ యం. హుసేనప్ప, కె.సుబ్రహ్మణ్యం, శ్రీమతి వెంకటసుబ్బమ్మ వున్నారు. స్థానిక ప్రభుత్వ అతిథిగృహాన్ని కూడా పురపాలక సంఘానికి అప్పగిస్తే ఆర్థికంగా మున్సిపాలిటీకి లాభం జరుగుతుందని మెమోరాండంలో పేర్కొనబడింది.

ఈ విషయంలో సమాధానమిస్తూ ముఖ్యమంత్రితో సంప్రదించిన తరువాత తెల్పుతానని అన్నారు.

రుద్రవరం ఫిర్కాకు ప్రి ఎక్స్‌టెన్షన్ బ్లాకు

ఆళ్ళగడ్డ, సెప్టెం 3

కర్నూలుజిల్లాలోనిఆళ్ళగడ్డతాలూకాల కొండప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వంవారు రుద్రవరం ఫిర్కాకు "ప్రిఎక్స్‌టెన్షన్ బ్లాకు"ను యేర్పాటు చేశారని స్థానిక శాసనసభ సభ్యులు శ్రీ సి పి. తిమ్మారెడ్డి తెల్పుతున్నారు.

"తాలూకాలో అతివృష్టివల్ల పంటలు నాశనమౌతున్నాయి. వాణిజ్య పంటలు చాల దెబ్బతింటున్నాయి. దీనివల్ల తాలూకాలోని రైతులంతా చాల ఆందోళన చెందుతున్నారు త్వరలో ఆళ్ళగడ్డనుండి అహోబిలంకు, చాగలమర్రినుండి మహాదేవపురంకు రోడ్డునువేస్తే కూలీలకు కనీసము నిత్యజీవితానికి మేలుంటుందని పనులుచేసి బ్రతికేవారికి ప్రభుత్వంతో చెప్పి పనులు కల్పించే ప్రయత్నం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

రెండు మరణాలు

కర్నూలు, సెప్టెం 3

ఆళ్లగడ్డ సమీపంలో వుండే పడకండ్ల గ్రామంలో 21-8-58న శ్రీగొల్ల పుల్లన్నను సాలెసోమన్న అనువాడు హత్యచేశాడు. వెంటనే ఆళ్ళగడ్డ పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరుఅతనినికత్తితో సహా అరెస్టుచేశాడు. హత్యవిషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కర్నూలు పట్టణంలోని చిత్తారి వీధిలో బంగారమ్మ (23 సం॥లు) శవము బావిలో దొరికింది. ఈమెకు నలుగురు బిడ్డలు- మరణానికి కారణాలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (మా॥వి)

గోషామహాల్ ఫుట్‌బాల్ స్టేడియం

రాజమండ్రి, సెప్టెం 3

హైద్రాబాద్‌లోని గోషామహాల్ ఫుటుబాల్ స్టేడియం సహాయార్థం గత ఆదివారం యిక్కడ జరిగిన ప్రదర్శన పోటీలో సుమారు రు. 7,000 వసూలయినవి.

రేడియో

హైద్రాబాద్

475.4 మీ (740 కిలోసై)

శుక్రవారం సెప్టెంబర్, 5

హైద్రాబాదు ఎ.

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 'త్యాగరాజ నౌకాచరిత్ర కీర్తనలు', 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము. 8-45 ఉపాలిందూ: భజన్ (ఎ.భ). 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భజన్, గీత్ (భ),1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-45 విరామ సంగీతము (భ). 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్-బివలె 2-10 ఉ-వా, 2-20 ఉన్నతపాఠశాల విద్యార్థులకు, 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 3-30 విరామసంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ). 4-15 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ. 7-30, కర్ణాటక సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (సుగమ్‌సంగీత్, విజయవాడనుండిరిలే) 9-50 గాంధీ చర్చ (హిందీ), 10-00 సలామ్ బాంబే మర్మియా: నూర్ ఉన్నిసా, బాంబేసాథి 10-15 మర్మియాబాంబే నౌహా:షకీనాఖానూం, బాంబేసాథి, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు- బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాదు ఎ-వలె 8-15 టి ఎన్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం (భ), 8-30 హైద్రాబాదుఎవలె -00 ప్రసారసమాప్తి

30 86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు ఎ-వలె 1-00 ఉపద్రష్ట కృష్ణమూర్తి, 1-50 హైద్రాబాదు బి-వలె. 2-00సారంగి: నిలయవిద్యాంసుడు, 2-20 హైద్రాబాదు-ఎ వలె, 3-45 వయొలిన్: నిలయ విద్యాంసుడు. 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ-వలె 9-15 డి. కె. పట్టమ్మాళ్ (భ), 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-00 కర్ణాటక గాత్రసంగీతము (ఎ భ), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం,6-35ప్రసార తరంగిణి, 6-40భక్తిరంజని: చేపిస్తుతి, 7-00 తె-వా, 7-15 కోటరామకృష్ణయ్య: వయొలిన్, 7-40 గాంధీ చర్చ-భజనావళి, 8-00 ఆం-వా,8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 "మీరాకేప్రభు" మీరాభజనావళి (భ), 1-30 శాస్త్రీయ వాద్యసంగీతము (భ). 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 వేణువు: నిలయ విద్వాంసుడు. 2-20 (హైద్రాబాదు నుండిరిలే), 2-50 వేణువు: నిలయ విద్వాంసుడు.3-00 మాధ్యమిక పాఠశాలవిద్యార్థులకు చూచి వద్దాము: కొండపల్లి సంగీతపాఠము, 3-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం నీలాటిరేవు- స్త్రీల కార్యక్రమము, ముచ్చటలు లాలిపాట స్త్రీలపాట సారెకు సారె హాస్యరూపకము పిచ్చాపాటి ఆనాటి జీవితము: వినోదాలు, దేడుకలు ప్రసంగము అద్దేపల్లి విపే కానందదేవి ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగుల రాట్నంపిల్లల కార్యక్రమము, 7-30 [హైద్రాబాదు నుండి రిలే], 9-00 ఆం-వా, 9-15 గోకులం, రూపకం రచన:వింజమూరి శివరామ రావు, 9-30సుగమ్‌సంగీత్: మాధవ పెద్ది రామస్వామి. 9-50 కోటరామకృష్ణయ్య: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైద్రాబాదు, సెప్టెంబరు 2

బంగారం	108-0-0
అశోక చీపులు	108-8-0
నవరను	70-0-0
వెండి తు. 100 కి.	184-0-0
చిల్లర తు.1 కి.	1-14-0



ఉత్తర అమెరికాలో ఆర్కిటిక్ సర్కిల్ ప్రాంతానగల పర్వతభూమి అలాస్కా. 1867లో యీ భాగాన్ని అమెరికా రష్యానుండి కొన్నది. జునీవ్ దీని రాజధాని నగరం. ఎస్కిమోలు, అలూట్లు, ఇండియన్లు, అమెరికానుండి వలసవచ్చిన ఇతరులు ఇక్కడ నివసిస్తుంటారు. మొదటి చిత్రంలో ఎస్కిమోలను చూడవచ్చు. ఆ యెడారి ప్రధాన ఘట్టాల్ని రికార్డు చేయడానికై బొమ్మలు గీయడం వారి ఆచారం.

అలాస్కాకు రాకపోకలన్నీ పూర్తిగా విమానాలద్వారా జరుగవలసిందే. రెండో చిత్రంలోని అలాస్కాలోని మౌంట్ మికిన్‌లీ నేషనల్ పార్క్‌అనే ప్రాంతం. ఇది 20 లక్షల ఎకరాల వైశాల్యం కలది. అలాస్కాలో సరుకులు, తపాలు, ప్రయాణీకులు అంతా విమానాల ద్వారానే రవాణా జరగాలి కనుక ఇక్కడి తలసరి విమాన ప్రయాణపు మైళ్లు ప్రపంచ మంతటికి రికార్డు స్థాపించిన లెక్కను సాధించాయి.

అలాస్కాలో కమ్యూనికేషన్ల నిమిత్తం ఉపయోగింపబడే అల్యూమినం పేర బోలిక్ ఆంటెనాస్ (61 అడుగుల వ్యాసం గలది)ను మూడో చిత్రంలో చూడవచ్చు. ఆర్కిటిక్ ప్రాంతపు వేగవంతమైన గాలులకు నిలువబడగలిగిన యీ పరికరాలే అలాస్కా కమ్యూనికేషన్లకు పునాదులు

టెండరు నోటీసు

నాగార్జునసాగర్ కుడి కాల్వల సర్కిల్ పబ్లిక్‌వర్క్స్ శాఖ, ఆంధ్రప్రదేశ్.

1. ఈ క్రింద ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కుడికాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే హిల్ కాలనీ, విజయపురి నార్తు- వారి ఆఫీసునందు ది 23-9-58 సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును.
2. టెండరు ఫారముల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు. 16.32- పదహారు రూపాయల ముప్పది రెండు నయాపైసలు.
3. టెండరు ఫారములకు దరఖాస్తు 12-9-58 తేదీ లోపు పంపవలెను.
4. టెండరు ఫారములు 15-9-58 తేదీ తర్వాత ఇవ్వబడును.
5. కంట్రాక్టు ఫారము- యల్. ఎస్.- అంప్‌నమ్.
6. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నం 3, విజయపురి నార్తు వారిపేర చెల్లించి ఆడ్రెస్సు టెండరు ఫారముల దరఖాస్తుతో పంపవలయును.

వ. నెం.	పని పేరు		బయానా ధనం డిపాజిట్	టెండరు డిపాజిట్	కాలపరిమితి
1.	నాగార్జునసాగరు కుడికాలవ	29/0 నుండి 29 4 వరకు త్రివ్వుట	11,750	11,750	12 మాసములు
2.	డిటో	29/4 నుండి 30/0 వరకు	11,750	11,750	12 ,,
3.	డిటో	30/0 నుండి 30/2	8,700	8,700	12 ,,
4.	డిటో	30/2 నుండి 30/4	8,700	8,700	12 ,,
5.	డిటో	30/4 నుండి 30/6	8,700	8,700	12 ,,
6.	డిటో	30/6 నుండి 31/0	8,700	8,700	12 ,,
7.	డిటో	31/0 నుండి 31/4	10000	10,000	12 ,,
8.	డిటో	31/4 నుండి 32/0	10000	10,000	12 ,,
9.	డిటో	32/0 నుండి 32/4	10000	10,000	12 ,,
10.	డిటో	32/4 నుండి 33/0	10000	10,000	12 ,,
11.	డిటో	5/4 నుండి 6/2	10000	10,000	12 ,,

సం. యం. ఎ. రహమాన్

సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కుడికాలువ సర్కిల్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఇంపైన సంగీతమునకు నేడే తప్పక చూడండి.

బాంబే ఫిలిమ్స్ వారి

"యహూది"

తా॥ సొహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, అన్వర్, కక్కు & కమలాలక్ష్మణ్.

నిర్మాత: సాదిక్ బి. వాచ. దర్శకత్వం: బిమల్ రాయ్.

సంగీతం: శంకర్ జైకిషన్.

జమ్ అుద్ రాయల్ చిత్రా

హైద్రాబాద్. హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

రేపు సా॥ 3-30 గం॥ మహత్తరమైన విడుదల.

" మేల ..... బాబుల్ ..... ఉడన్ ఖటోల ..... "

చిత్రముల నిర్మాత మరియొక చిత్రమును సమర్పించుచున్నారు.

సున్నీ ఆర్ట్ ప్రొడక్షన్స్ * మాలిక్ *

తా॥ సురయ, తలత్‌మహమూద్, జీవన్, రూప్‌మాల, లలితాపావర్, కుమార్, ముక్రి, పారో, బద్రిప్రసాద్ మరియు రాధాకృష్ణ.

నిర్మాత: నౌషాద్. దర్శకత్వం: ఎస్. ఎం. యూసఫ్. సంగీతం: గులాం మహమ్మద్.

-: ఒకే ప్రయాణం :-

దిల్‌షాద్ & అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

కపూర్‌చంద్ బ్రదర్స్ (బెంగుళూరు) విడుదల.

(Trupix)

రాహత్‌మహల్ & రంజిత్

ముషీరాబాద్. రాయ్‌చూర్.

ప్రి కా పి కు ర్స్

సంతోషం

తా; అంజలి, నాగేశ్వరరావు రేలంగి.

దీపక్‌మహల్ - హైద్రాబాద్.

మరియు రామా టాకీస్ - వరంగల్. అశోక్ - నిజామాబాద్

నేటి వ్యాపారధరలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, సెప్టెంబరు 8

120- శేర్లు. పల్లాఒక్కంటికి

దొడ్డుబియ్యం	55-0-0	57-0-0
వెంబర్లు కొ॥	58-0-0	61-8-0
పాంబర్లు కొ॥	67-0-0	70-0-0
మూకలు	35-0-0	42-0-0
వరంగల్ సాం॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి	55-0-0	56-8-0
కందులు చిన్నవి	50-0-0	54-0-0
మినుములు	52-0-0	52-4-0
పెసగలు	58-8-0	56-8-0
నెల్లం	45-0-0	52-0-0
పెసట్లు	54-0-0	56-8-0
తెల్లతొన్నలు	41-8-0	42-8-0
పచ్చ తొన్నలు	38-0-0	38-8-0
మిరపకాయలు	170-0-0	193-0-0
పసుపు	53-0-0	55-0-0
పుల్లగడ్డ కొ॥	18-0-0	23-4-0
చింతపండు కొ॥	54-0-0	72 0-0
పల్లపులువలు	38-8-0	39-0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
లోధన్ శక్కర	(సం॥18)	105-8-0
పెద్దకందిపప్పు	77-0-0	78-0-0
చిన్నకందిపప్పు	70-0-0	72-0-0
సెనగపప్పు	65-0-0	66-0-0
పెసరపప్పు	74-0-0	76-0-0
మినుపపప్పు		63-0-0
లంకపిండి	64-0-0	65-0-0
ఆముదాలు	61-8-0	62-0-0

21 శేర్ల మణుగు

అల్లం	10-0-0	10-8-0
ఉల్లిగడ్డ	10-8-0	12-8-0
పల్కు మూటె		18-1-0
ఆలుగడ్డలు	5-2	5-1-0

ఈవ్రకారము యీరోజు అయిన దరలు 'వార్తి'యించినాము గిట్టిన వరుకులు పంపవచ్చును. తెప్పించుకో వచ్చును.

రాష్ట్రంలోనిముఠికిపేటల నిర్మూలన

ఈఏడు రు. 15 లక్షల కేటాయింపు

హైదరాబాద్, సెప్టెం 8

1958-59లో ముఠికిపేటల నిర్మూలన కార్యక్రమానికి రు 15 లక్షలు కేటాయించబడింది. అందు యాకుత్ పూరలో నగరాభివృద్ధి బోర్డు పథకానికి రు. 9.12 లక్షలు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు రు. 3.83 లక్షలు, సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు రు. 2 లక్షలు కేటాయించబడినవి.

అందు నగరాభివృద్ధి బోర్డు జూలై మాసాంతంవరకూ రు. 1.67 లక్షల్ని ఖర్చు చేసింది.

విశాఖపట్నంలో గాజిపేట పథకం, విజయవాడలో శాస్త్రిరావు పేట పథకం, రాజమండ్రిలో కంబలపేట పథకం, చీరాలలో విఠల్‌నగర్ పథకం రూపొందించబడినవి.

——

తూర్పు ఆసియాలోని తీవ్ర పరిస్థితి

నేడే న్యూయార్కులో ఐసెన్‌హోవరుతో డల్లెస్ చర్చలు

న్యూయార్కు, సెప్టెం 8

తూర్పు ఆసియాలోని తీవ్ర పరిస్థితిపై అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ గురువారంనాడు న్యూయార్కులో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరుతో చర్చలు జరుపుతారని యిక్కడ ప్రకటించబడింది.

డల్లెస్ వాషింగ్టన్‌లో యితర నాయకులతో చర్చల్ని ముగించుకొన్న తరువాత విశ్రాంతి గృహంలో నున్న ఐసెన్‌హోవర్‌తో చర్చలు జరుపుతారన్నమాట. నిన్న ఉదయం డల్లెస్ అమెరికా సైనిక, వైమానిక, నౌకాదళాల అధినేతలతో సంప్రదింపులు జరిపారు. ఫార్మోజా ప్రాంతంలోని "తీవ్ర స్థితి"ని వారు పరిశీలించారు.

గత యుద్ధ కాలంనాటి బాంబు

ఇనుపముక్క అనిపిల్లలు తీయగా ప్రేలి 11 గురి మృతి

వార్సా, సెప్టెం 8

పిల్లలకు దొరికిన ఒక ఇనుప పదార్థం ప్రేలగా 11 గురు పిల్లలు వెంటనే చనిపోవడం, మరిద్దరు అతి తీవ్రంగా గాయపడటం పోష్నుకవద్దగల పిలాలో నిన్న జరిగింది. ఆఇనుపముక్క వారికి నదిలో దొరికిందట. దానిని నదీతీరానికి తీసుకొని రాబోతుండగా అది ప్రేలింది.

పోలిష్ మిలటరీ ఇంజనీర్లు ఆతరువాత నదీతీరంలో మరి నాల్గు అట్టి బాంబుల్ని చూశారు. గత యుద్ధ సమయంలో అవి అక్కడ ఉంచబడినవని వారు భావించారు. (యు-పి-ఐ)

——

మద్రాసు పంచాయత్ బిల్లు ముసాయిదా

విజయవాడ, సెప్టెం 8

జిల్లా బోర్డుల్ని రద్దుచేసి వాటిస్థానే అభివృద్ధి బ్లాకుస్థాయిలో పంచాయతీ యూనియన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేయాలని ఒక ప్రతిపాదన యీవేళ మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన మద్రాసు పంచాయత్ బిల్లు 1958 ముసాయిదాలో పేర్కొనబడింది.

——

లండన్ విమానప్రమాదం

మృతుల సంఖ్య పదిహేను

లండన్, సెప్టెం 8

నిన్న ఉదయం సౌథాల్ ప్రాంతంలో (లండన్ సమీపాన) ఇండ్లమీద విమానం కూలినందున జరిగిన ప్రమాదంలో 15 మంది చనిపోయారని రాత్రికి అందిన వార్తలవల్ల తెలిసింది.

ప్రమాదంలో పడిన విమానం ఒక ప్రయివేటు కంపెనీ ఇండిపెంట్ ఏర్ లైన్స్‌కు చెందిన వైకింగు విమానం.

అమెరికాలోకెల్ల అత్యధికమైన ఎత్తు-ప్రపంచంలోకెల్ల ఎత్తయిన వాటిలో మూడవది-గల హోవర్ డాం. ఇది అరిజోనా, నెవడాల్లోని కలోరాడో నదిమీద నిర్మించబడింది. ఈడాం పొడవు రెండుఫర్లాంగులు, ఎత్తు కనీసం 60 అంతస్తులుండే భవనానికి ఉండేటంతఎత్తు. దీన్ని 1936లో పూర్తి చేశారు.



ఈ చిత్రంలోనిది సికోర్స్కి ఎస్-62 అను ప్రప్రథమ ఆంఫిబియస్ హెలికాప్టర్. ఇది గాలిలో ఎగురగలగడమేకాక నీటిపై కూడా. నౌకవలె ప్రయాణం చేయగలదు. దీని బరువు 4550 పౌన్లు; దీని ద్వారా 3 వేల పౌన్ల బరువుగల పరకుల్ని రవాణా చేయవచ్చు. ఇది గంటకు 105 మైళ్ళ వేగంతో పోతుంది. దీని కాబిన్‌లో 10-12 మంది ప్రయాణీకులు కూర్చోవచ్చును.

హరిజన దేవాలయ ప్రవేశం

కాకినాడ, సెప్టెం 8

కాజులూరు గ్రామంలో చిరకాలం నుంచి ప్రయివేటు లేక వల్లిక్కు అనే తగువులోనున్న శ్రీ విశ్వేశ్వరాలయంలో 30 ఆగస్టున జిల్లా హరిజన సేవక సంఘంవారి అధ్యర్యమున 300 మంది హరిజనులు ప్రవేశించి ప్రార్థనలు జరిపిరి. కార్యదర్శి శ్రీ శతకోపం, శ్రీ ఫణిశాస్త్రి, డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. వి. నరసింగరావు దీనికి నాయకత్వం వహించిరి. దేవాలయ ధర్మకర్త, పూజారి మొదటకొంతసేపు దేవాలయానికి తాళం వేసి కనబడకుండ పరారీ అయిరి. డిప్యూటీ కలెక్టరు ధర్మకర్తను, పూజారిని రప్పించి తాళం తీయించి దేవదర్శనమునకు అవకాశం కల్పించిరి. ఈ దేవాలయంలోనికి హరిజనులు రాకూడదని, ఇది ప్రయివేటు సొత్తు అని చాలా కాలంనుంచి వాదనజరుగుచున్నది. కడకు ప్రభుత్వం దీనిని పబ్లిక్ దేవాలయంగా ప్రకటించినది.

ప్రార్థనా నంతరం దేవాలయ ప్రాంగణములో శ్రీ జి. వి. నరసింగరావు అధ్యక్షతను సభ జరిగినది. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలందరూ ఈశ్వరుని బిడ్డలనియు దేవునికి హరిజన, గిరిజన అనే పక్షపాతం లేదనియు అందరికి సమాన న్యాయము చేయుటయే ఆయన సంకల్పమనియు ప్రభుత్వ శాసనములతో నిమిత్తం లేకుండ ప్రజలు తమలోనున్న హెచ్చుతగ్గుభావములను, ద్వేష భావములను విడిచి హృదయములు పవిత్రం చేసుకొని దీన జనోద్ధరణ జరపాలనీ చెప్పిరి

కాకినాడ హాస్టలు బాలికలు భజన కీర్తనలు పాడుచూ సుమారు వెయ్యి మందితో గ్రామవీధులగుండా ఊరేగింపు జరిపిరి.

గ్రామంలో పంచాయతీ బోర్డు ఆఫీసువద్ద జరిగిన మరొకసభకు గ్రామ పెద్ద వృద్ధుడైన శ్రీ యాళ్ళ అప్పల స్వామి అధ్యక్షత వహించిరి. శ్రీ శతకోపం అస్పృశ్యతా నివారణావశ్యకతను ఉద్ఘాటించిరి.

శ్రీ మంగంగనిరాజు (హరిజన ముఖ్యుడు) అతిథులకు తేనీటి విందు చేసిరి.

సాయంత్రం కాకినాడ గాంధీ భవనంలో హరిజన సంక్షేమ దినోత్సవం అంబర్ చర్లా 6వ కళ్యకు ప్రారంభోత్సవం జరిగినవి. (ఒ-వి)

చక్కరతీసే కొత్త పద్ధతి

కనుగొన్న బందరువాసికి బహుమతి

మచిలీపట్నం, సెప్టెంబరు 8

శాస్త్రీయ నైపుణ్యం, మానవ సంక్షేమ అభివృద్ధికై నెలకొల్పబడిన బొంబాయిలోనిపృథ్వీట్రస్టుఫిజిక్స్‌లో చక్కని కృషిచేసి, చక్కెర ఉత్పత్తిని సాధించిన శ్రీ కంచి శేషగిరిరావు (మచిలీపట్నం)కు రు. 500 విలువైన పృథ్వీ బహుమానం" డి. పి. హెచ్, డిగ్రీలను యిచ్చింది.

శ్రీ శేషగిరిరావు సూత్రంప్రకారం ఎసిటోన్ లేక ఆర్గానిక్ సాల్వంట్‌ను ఉపయోగించడంద్వారాచెరకు చితుక గొట్టబడిన చెరకు కరనుండిగాని రసం నుండిగాని చక్కెరను ఉత్పత్తిచేయవచ్చును.

ఈవిధానంలో నున్నం. కార్బన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, ఫోస్ఫేట్లు, జెనెచార్ మున్నగునవి ఉపయోగించనవసరం ఉండదు. ఈ సాల్వంట్‌ను మళ్లీ ఉపయోగించవచ్చు.

లండన్ విశ్వవిద్యాలయ వైద్య కళాశాలకు చెందిన డా॥ రాల్ఫ్ లూయీ వెయిన్, హైదరాబాద్ ప్రభుత్వ హార్టికల్చరిస్టు శ్రీ ఎల్. వెంకటరత్నం, డా॥ జేన్ గోవర్డ్సు (బెల్జియం), డా॥ ఎల్. సి. జరివాలా (బొంబాయి), పి-ఎల్-జి జాన్‌స్టన్ (కలకత్తా)లకు కూడ యితర రంగాలలో బహుమతులు యివ్వబడినవి. కేంద్ర రవాణాల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పృథ్వీ ట్రస్టుకు అధ్యక్షుడు. (యు-పి-ఐ)

——

హార్వర్డు విశ్వవిద్యాలయానికి డా॥ నిజాముద్దీన్

హైదరాబాద్, సెప్టెం 8

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఓరియంటల్ పబ్లికేషన్స్‌బ్యురో డైరెక్టర్ డా॥ ఎం. నిజాముద్దీన్ 1958కు హార్వర్డు విశ్వవిద్యాలయానికి విజిటింగ్ స్కాలర్‌గా ఎన్నుకోబడినారు.

ప్రణాళిక అమలులో మనకు ఆలోచనాశక్తి కొరవడింది

ప్రొ. మహాలనాబిస్ వివరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 8

ప్లానింగ్ కమీషన్ సలహాదారుడు ప్రొ॥ పి.సి. మహాలనోబిస్ గత ఆదివారం నాడు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ పంచవర్ష ప్రణాళికల్ని అమలు జరపడంలో చక్కగా ఆలోచించడం అనేది దేశములో కొరవడిందని అన్నారు.

ఈకొరతవలన అభివృద్ధి మందంగా జరుగుతున్నది. జాతీయసంపదను అధికం చేయడంద్వారా ప్రజల జీవన స్థాయిని అధికంచేయడానికి ప్రణాళిక ఉద్దేశించబడిందని ఆయనన్నారు. దీని కొరకై మూల పరిశ్రమల్ని అభివృద్ధి పరచవలసి ఉంది. భారత దేశానికి ఇనుములాటి ముడిపదార్థాలు మిక్కుటంగా ఉన్నవి. కార్మికశక్తి నిర్వహణ సమర్థత ఉన్నవి. అయినా మంచిఆలోచనా శక్తి లేక మనం వెనుకబడి పోతున్నాం అని ఆయనన్నారు.

ప్రణాళికను అమలు జరుపడములో విద్యార్థులు నిర్వహించేపాత్రను ప్రస్తావించి వారు ఆలోచించి దేశంలోని లోపాలకు నివారణోపాయాల్ని సూచించవచ్చునని ఆయనన్నారు. మన ఆలోచనాశక్తిని అభివృద్ధిపరచుకొంటే విదేశీమారకం యిబ్బందుల్ని తొలగించుకోడానికి దోహదం చేయగలం.

విదేశాలనుండి తిండిగింజల్ని దిగుమతి చేసుకోవడంకంటె మన దేశంలో ఉత్పత్తిని అధికంచేయడమే ఉత్తమమని ఆలోచనాపరుడు భావిస్తాడు. అదే విధంగామనం ఇనుము, ఉక్కు, పవర్ ఉత్పత్తి సమస్యల్ని పరిష్కరించుకోగలం.

నిర్మాణాత్మకమైన ఆలోచనాశక్తిని అభివృద్ధి పరచుకోడానికి గాను నేటివిద్యార్థి పంచవర్ష ప్రణాళికను అమలు జరపడానికి గొప్ప పాత్రను నిర్వహించవలసి ఉంటుంది. నేటి విద్యార్థులు పరిపాలనా నిర్వాహకులు. శాస్త్రీయ, సాంకేతిక నిపుణులుగా తయారవుతారు గనుక జాతి సంపదను అధికం చేయడానికి పరిశ్రమల్ని పెంపొందించాలి.

విశ్వవిద్యాలయ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రొ॥ సి మహాదేవన్ ఈసమావేశానికిఅధ్యక్షతవహిస్తూవిశ్వవిద్యాలయాలు కేవలం పరీక్షల్ని నిర్వహించే సంస్థలు మాత్రమే కారాదనీ, పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంలో వివిధ అమలు జరపడంలో, వివిధ అంశాల్ని చర్చించడానికి గోష్ఠుల్ని ఏర్పాటు చేయాలనీ అన్నారు.

....—

ఇందోర్ కార్పొరేషన్ ఆదాయం

ఇందోర్, సెప్టెంబరు 8

ఇందోర్ మున్సిపల్ కార్పొరేషన్ గతరాత్రి సమావేశమై 1958-59 సంవత్సరంఆదాయం క్రింద రు.5686500లు లభించగలదని లెక్కవేసింది. ఇందులో 40 లక్షలు ఆస్థాయిపన్ను వల్లనే చేకూరుతుందట.

....—

మాడపాటికి ప్రశంసలు

[మొదటిపేజి తరువాయి]

శ్రీ కాళేశ్వరరావు ఉపన్యాసం

అధ్యక్షుని కోరికపై శ్రీహనుమంతరావునుఆశీర్వదిస్తూ శ్రీకాళేశ్వరరావు ఇట్లు ఉపన్యసించారు.

"తెలంగాణాకు ఏకైక వాయకులైన శ్రీమాడపాటిహనుమంతరావు గారిని విజయవాడ పౌరులు ఇంత గొప్పగా సన్మానించటం సంతోషంగా ఉన్నది. హైదరాబాదుతర్వాత విజయవాడ ఆంధ్రప్రదేశానికి రాజకీయ కేంద్రం. శ్రీ హనుమంతరావుగారు ఆంధ్రోద్యమవాదిగా గల సంస్థలను బహుజాగ్రత్తగా నడుపుకొనివచ్చారు. అనేక తుఫానులను వారు ఎదుర్కొన్నారు. విశాలాంధ్ర స్థాపనకు నాకు వారిచ్చిన తోడ్పాటుగొప్పది. వ్యతిరేక వాతావరణంలోఉన్న తెలంగాణా వారిని విశాలాంధ్రకు అనుకూలంగా చేయటంలోవారు చాలా సహాయపడ్డారు. విశాలాంధ్ర ఏర్పడింది. విశాలాంధ్ర ఏర్పడుటకు శ్రీ సంజీవరెడ్డి, శ్రీసత్యనారాయణరాజు నిస్సంకోచముగా పనిచేశారు. శ్రీ సంజీవరెడ్డి మెరికలాంటి వ్యక్తి. ఆంధ్రరాజకీయాలను సమర్థవంతంగా చతురతతోనిర్వహించుకువస్తున్న యువకుడు. ఆయన నాయకత్వంక్రింద ఆంధ్రప్రదేశ్ పురోగమిస్తున్నది. అన్నివిధాల తెలంగాణా వెనుకబడియున్నది. ఆప్రాంత అభివృద్ధికి శ్రీ సంజీవరెడ్డి కృషి చేస్తున్నారు. శ్రీ హనుమంతరావు గారి సలహాతో తెలంగాణాకు రూపురేఖలు దిద్దబడగలవు."

శ్రీమల్లెల శ్రీరామమూర్తి వందన ములర్పించారు శ్రీ హనుమంతరావు ఆంధ్రా ప్రాంతంలో పర్యటించి పరిస్థితులను అవగాహన చేసుకోవాలని ఆయన కోరారు.

(ఒ.వి.)

భారత తంతి, తపాలాశాఖ

హైదరాబాద్ సర్కిల్‌లో దిగువ రిక్రూటింగ్ యూనిట్ల యందు క్లరికల్ మరియు సంబంధించిన వర్గములకు మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషు, (2) జాగ్రఫీ, (3) లెక్కలు లేక అర్థమెట్రిక్, (4) హిందీ ప్రాంతీయభాష లేక సంస్కృతము, హిందీ లేక ప్రాంతీయ భాషను పరీక్షలో తీసుకొననియెడల సంస్కృతములో పొందిన మార్కులను బట్టి రిక్రూట్‌మెంటు చేసుకోబడును.

(2) వేతనపుస్కేలు రు. 60-4-120 ఇ. బి. 5-170 మాములు అలవెన్సులుకలిపి.

(3) 1-7-1958 కి టెలిగ్రాఫిస్టుల వయస్సు 17 సంవత్సరములకు తక్కువ లేకను 24 సం॥ మించకుండగను మరియు ఇతరవర్గముల వారికి 18 సం॥ తక్కువలేకయు, 24 సం॥ మించకుండా యుండవలెను. కొన్నివర్గముల వ్యక్తులకు మరియు నిమ్నతరగతులు, కొండజాతులవారికి ఎక్కువ వయస్సు పరిమితి సడలింపబడును.

(4) పదవికొఱకు ప్రయత్నించునట్టి పురుష/స్త్రీ అభ్యర్థులు నిర్ణీత ఫారములో దరఖాస్తు రిక్రూటింగ్ యూనిట్ అధికారికి పంపవలెను. దరఖాస్తులుపంపు సూచనలతోసహా నిర్ణీత దరఖాస్తు ఫారములు రు. 1/- (నిమ్నతరగతి, కొండజాతులవారు 4 అణాలు మాత్రమే) ఇండియన్ పోస్టల్ ఆర్డర్, లేక మణియార్డరుద్వారా రిక్రూటింగ్ అధికారికిగాని లేక పోస్టాఫీసులోగాని చెల్లించేయెడల నిమ్నతరగతి కొండజాతుల వారి విషయములో డబ్బు డిపాజిట్ రసీదు అందజేసేయెడల రిక్రూటింగ్ యూనిట్ అధికారినుండి పొందవచ్చును. ఈ డబ్బు వాపసు ఇవ్వబడదు. నిర్ణీతఫారములో దరఖాస్తుపూర్తిచేసి అవసరమయిన డాక్యుమెంట్లతో దరఖాస్తును రిక్రూటింగ్ యూనిట్ అధికారికి 30-9-1958 లోపు అందువట్లు పంపవలెను. నిర్ణయించిన తేదీ తరువాత వచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు.

రిక్రూటింగ్ యూనిట్ల అధికారులు	పదవుల వర్గములు	గుర్తింపబడిన ప్రాంతీయభాష భాషలు.	ఖాళీలఅంచనా సంఖ్య మొత్తము	నిమ్న తరగతి	కొండజాతి
1. డైరెక్టర్ పోస్ట్ & టెలిగ్రాఫ్స్ హైదరాబాద్-(దక్కన్)	(1) గుమస్తాలు డి. ఎల్. ఓ. హైదరాబాద్.	తెలుగు కన్నడ మరాఠి ఉరుదు	8	1	1
	(2) గుమస్తాలు డి. టి. వి. హైదరాబాద్.	-o-	6	1	-
	(3) టెలిగ్రాఫిస్టు	-o-	12	2	1
	(4) గుమస్తాలు జి. టి. ఓ. సికింద్రాబాద్.	-o-	2	1	0
2. సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హైదరాబాద్.	గుమస్తాలు	-o-	20	7	5
3. డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్స్ హైదరాబాద్	(1) గుమస్తాలు	-o-	1	-	-
	(2) టెలిఫోన్ ఆపరేటర్స్	-o-	19	6	4
4. డివిజనల్ ఇంజనీర్, ఫోన్స్ హైదరాబాద్	(1) గుమస్తాలు	-o-	10	3	2
	(2) టెలిఫోన్ ఆపరేటర్లు	-o-	30	6	3
5. సూపరింటెండెంట్; ఆర్.ఎమ్.ఎస్. "జడ్" డివిజన్ హైదరాబాద్.	పార్టర్లు	-o-	8	3	1
6 సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ వరంగాబాద్	గుమస్తాలు	మరాఠి	16	6	2
7. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ బిదర్	గుమస్తాలు	కన్నడ/ మరాఠి	16	3	3
8, సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ గుల్బర్గా	గుమస్తాలు	కన్నడ	6	1	1
9. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ మహబూబ్‌నగర్	గుమస్తాలు	తెలుగు/ ఉరుదు	16	3	1
10. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ నిజామాబాద్	గుమస్తాలు	..	17	4	1
11. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ వరంగల్	గుమస్తాలు	..	8	2	1

టెలిగ్రాఫిస్టు వర్గములో 3 పదవులు, ఆంగ్లోఇండియన్స్‌కు రిజర్వుచేయబడినవి.

డైరెక్టర్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్, హైదరాబాద్ సర్కిల్.

నేడే 6-30 గం॥ ప్రారంభము

కుటుంబములకు ఉత్తమ సాంఘిక చిత్రము.
నేడే మీ కుటుంబములతో చూచి ఆనందించండి!

గాంధి & చోక్షి వారి

* నయాకదమ్ *

తా॥ బాలరాజ్‌సహాని, సులోచన, దేశిఇరాని, లలితాపావర్, నజీర్ హుసేన్, ఆగ, భగవాన్.
దర్శకత్వము: ఎన్. కె. వాలి.

మినర్వా - సికింద్రాబాద్.

రేపు మధ్యాహ్నము 12-15 గం॥ నుండి మహత్తరమైన విడుదల.

సీట్లు నిండిపోవుచున్న వి. త్వరపడండి!
మీరు చూచి మీ మిత్రులకు పోత్సాహము చేయండి.

బి. ఆర్. ఫిలిమ్స్ * సాధన *

తా: వైజయంతిమాల. సునీల్‌దత్, లీలాచట్నీస్. మన్‌మోహన్‌కృష్ణ, రాధాకృష్ణ.

దీపక్ & అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥
శుక్ర, శని, ఆది వారములు 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥
దీపక్‌లో సోమవారం 8 తేదీ నుండి ప్రతి రోజు సా॥ 3-30 గం॥ మ్యాటినీ
రోజు ఉ॥ 11-30 గం॥ నుండి 1 గం. వరకు హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
4 వారముల వరకు కాంప్లిమెంటరీలు చెల్లవు.
(Cima) ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

Edited Printed and Publishedby N. Narotham Reddy M. A for the Golkonda Publication Ltd at the Golkonda PatrikaPress Hyderabad(A.P)

రంగూన్ టేక్‌వుడ్ కొనువారికి శుభవార్త

పెద్ద మొత్తములో రంగూన్ టేక్ వుడ్ దూలములు మరియు దేవిడీలనుండి విప్పబడిన రాళ్లర్లు మరియు ఇతర నిర్మాణాత్మకమైన సామగ్రి, తలుపులు, కిటికీలు. టింక్ షీట్లు, ఇనుప దూలములు, గర్డర్లు, పెంకులు, ఫర్నీచర్, స్రాకరి, డ్యూరీలు, ఆటవస్తువు, సైకిళ్ళు, వేలాది గృహాలంకరణ వస్తువులు దివాన్ దేవిడివద్ద 1958 సెప్టెంబరు 7 వ తేది ఆదివారం ఉ॥ 10-00 గంటలకు బహిరంగ వేలము వేయబడును.

జె. మూసా అండ్ సన్స్.
ఆక్షనీర్స్: ఫోన్ 511I.

ప్రకటన

విశాఖపట్టణంలోని ఆంధ్ర వైద్య కళాశాలలో పర్టిఫైడ్ లేబరేటరీ టెక్నీషియన్లు, లేబరేటరీ అటెండెంట్ల కోర్సులలో చేరుటకు యస్. యస్. యల్. సి. లేక మెట్రిక్ పరీక్షలకు హాజరైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కోర్సు 1-10-58 తేదీనుండి ప్రారంభమవుతుంది. 15 నయాపైసల బిళ్ళలంటించి, సొంతచిరునామాగల కవరుపంపి, వ్రాతమూలకంగా కోరి, దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్, విశాఖపట్టణం, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వద్ద నుండి పొందవచ్చును.

దరఖాస్తులు స్వీకరించుటకు తుదిగడువు 18-9-58.

ఆంధ్ర వైద్యకళాశాల,
విశాఖపట్టణం-3. ప్రిన్సిపాల్.